# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 18, జూన్ 2024 | 16 పేజీలు




## గంజాయి విక్రయిస్తున్న 12మంది అరెస్ట్

6కిలోల గంజాయి, రూ.46 వేల నగదు స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి రాజశేఖర్‌రాజు



2లో...



## నల్లగొండను నందనవనంగా తీర్చిదిద్దుతా

- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

16లో...



## త్యాగానికి ప్రతీక బక్రీద్

- మైనార్టీలకు విద్య, ఉద్యోగలలో రిజర్వేషన్లను కల్పిస్తాం
- రాష్ట్ర రోడ్లు భవనాలు సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి


16లో...

# మాఫీపై మల్ల గుల్లాలు

ప్రభాతవార్త, సూర్యాపేట: ఏళ్ల తరబడి రైతులు రుణమాఫీకై ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడంతో రైతులు నష్టపోయారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రైతుల సంక్షేమమే ధ్యేయమంటూ వాగ్దానాలు చేస్తున్నారు. అధికారం చేపట్టగానే హామీల అమల్లో జాప్యం చేస్తున్నారు. దీంతో రైతులు పాలకులపై కారాలు మిరియాలు నూరుతున్నారు. ప్రతిపక్ష పార్టీలు సైతం అధికార పక్షంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రైతులను తమ వైపు తిప్పుకుని ఓట్లు దండుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత వరుస ఎన్నికలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడంలో కొంత ఆలస్యం జరిగిన సంగతి తెలిసిందే.

- నిధుల సేకరణకై మార్గాల అన్వేషణ
- భారం తగ్గించుకునేలా కసరత్తు
- దశలవారీగా రుణమాఫీ అమలు
- అర్హుల వివరాల సేకరణ ప్రారంభం

వివరాలు 2లో..






## ఇరిగేషన్, రెవెన్యూ శాఖల మధ్య కొరవడిన సమన్వయం

- బుట్టదాఖలైన ఇరిగేషన్ శాఖ నివేదికలు
- భువనగిరి నడిబొడ్డునే అన్యాక్రాంతం అవుతున్న చెరువు శిఖం
- మౌనం వీడని ఉన్నతాధికారులు
- ఆందోళన కార్యక్రమానికి సిద్ధమవుతున్న అఖిలపక్షాలు

భువనగిరి, ప్రభాతవార్త : ఇరిగేషన్, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం కొరవడినట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రభుత్వం ఒక వైపు భూగర్భజలాలను పెంపొందించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి నీటి సంరక్షణకు శ్రీకారం చుడుతున్నా క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో కోట్లాదిరూపాయలు విలువ చేసే చెరువు శిఖం భూములు దర్జాగా అన్యాక్రాంతం అవుతున్నాయి. జిల్లా కేంద్రమైన భువనగిరి నడిబొడ్డునే కోట్లాది రూపాయలు విలువ చేసే చెరువు శిఖం భూములను కొంతమంది రియలేస్టేటర్లు దర్జాగా ఆక్రమించుకుని అనధికారిక వెంచర్లను నిర్వహిస్తుండడమే నిదర్శనం. చెరువు శిఖం భూములను ఆక్రమించుకోవడమే కాకుండా లే అవుట్‌లుగా అనధికారిక వెంచర్లను నిర్వహిస్తుండడమే కాకుండా విద్యుత్ సౌకర్యం, పక్కా సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ కాలువలు ఏర్పాటు చేయడంతో పాటు జిల్లా కేంద్రంలోని పెద్ద చెరువు సుమారుగా 20 ఎకరాలకు పై చిలుకే ఆక్రమించుకుని నీటి వనరులను ధ్వంసం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఏకంగా జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులు లిఖితపూర్వకంగా స్థానిక రెవెన్యూ అధికారులకు నివేదించినా నివేదికలో బుట్టదాఖలయ్యాయి.

2లో...

## ఆగని బస్సులు.. ప్రయాణీకుల ఇబ్బందులు..!

నార్కట్‌పల్లి, ప్రభాతవార్త : ఆర్టీసి బస్సుల కోసం ప్రయాణీకులకు ఇబ్బందులు తప్పడం లేదు. 65వ నెంబర్ జాతీయ రహదారిపై నైజాం కాలంలో ఏర్పాటు చేసిన నార్కట్‌పల్లి బస్‌డిపోను ఎత్తివేయడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలతో పాటు ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారు. 1932లో ఏర్పాటు చేసిన ఈ బస్సు డిపోకు అప్పట్లో 8 బస్సులను నడిపించారు. దశలవారీగా బస్సుల సంఖ్యను పెంచుకుంటూ వస్తూ పెద్ద డిపోగా మార్చారు. చివరికి 64 బస్సులతో ముఖ్యమైన ఆదాయ వనరుగా ఉన్న నార్కట్‌పల్లి బస్సు డిపోను ఎత్తివేసి బస్సులను ఇతర డిపోలకు బదిలీ చేశారు. సుమారు 400 మంది కార్మికులను కూడా రిజియన్ పరిధిలోని అన్ని డిపోలకు కేటగిరి వారీగా బదిలీ చేశారు.

డిపో ఎత్తివేతపై మంత్రి మౌనమెందుకు

ఆదాయం ఘనం.. చర్యలు శూన్యం



8లో...



# ఇరిగేషన్, రెవెన్యూ శాఖల మధ్య కొరవడిన సమన్వయం






మొదటి పేజీ తరువాయి

దీనిని ఆసరాగా చేసుకున్న లియాల్టర్‌లు తమకు ఎవ్వరూ అడ్డు లేరనే ధీమాలో కొనసాగడమే కాకుండా ఏకంగా అదే చెరువులో పక్కా బీటీ రోడ్లు నిర్మిస్తూ తమ వ్యాపారాలను మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగిస్తున్నా అటు వైపు దృష్టి సారించాల్సిన రెవెన్యూ అధికార యంత్రాంగం నిద్రమత్తులో జోగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా భువనగిరి మండల పరిధిలోని వడాయిగూడెం ఊరచెరువు సైతం కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకుని దర్జాగా అనధికారిక వెంచర్లను నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిన అటువైపు దృష్టి సారించే నాధుడే కరువయ్యాడు. గత ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో నాలుగు విడుతలుగా నిర్వహించిన మిషన్ కాకతీయ పథకంలో 4456 చెరువుల మరమ్మత్తులలో భాగంగా సుమారుగా రూ.1220 కోట్ల నిధులను కేటాయించింది. ఇందులో సుమారుగా 3362 చెరువులను మరమ్మత్తులు చేపట్టినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు వందల కోట్లతో చెరువుల మరమ్మత్తులకు నిధులు కేటాయిస్తుంటే మరోవైపు కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ చెరువు, కుంట శిఖం భూములు అక్రమ చెరల్లో కబ్జాకు గురవుతున్నా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు ముందుకు అడుగులు వేయలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికంతటికి ప్రధాన కారణం రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో పాటు సమీపంలోనే పవిత్రమైన శ్రీలక్ష్మీనరసింహాస్వామి పుణ్యక్షేత్రం నేషనల్ రహదారితో పాటు ఇతర పుణ్యక్షేత్రాలు ఉండడంతో అమాంతంగా భూముల ధరలు పెరగడంతో ఈ ప్రాంతంపై పలుకుబడి కలిగిన రియలేస్టేట్ వ్యాపారులు చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని చెరువు శిఖం భూములపై కన్నేస్తున్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోనే కోట్లాది రూపాయలు విలువ చేసే చెరువు శిఖం భూములు దర్జాగా ఆక్రమణకు గురవుతున్నా జిల్లా ఉన్నతాధికారులు సైతం మౌనం వీడకపోతుండడంతో చిన్ననీటి వనరులను కాపాడేందుకు పార్టీల తారతమ్యం లేకుండా అఖిలపక్షాల నేతలు ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించిన ఆందోళన కార్యక్రమానికి సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉండగా ఆర్డీవో క్యాంపు కార్యాలయానికి సమీపంలోనే సర్వే నెంబర్ 146, 147, 148,149తో పాటు 183లో ఇరిగేషన్ శాఖ పేరుమీదున్న ప్రభుత్వ భూములు సైతం కొంతమంది ఆక్రమించుకుని కబ్జా చేసే ప్రయత్నాలు చేస్తున్నప్పటికి సంబంధిత అధికారులకు ఇరిగేషన్ శాఖ అధికారులు లిఖితపూర్వకంగా నివేదించినా రెవెన్యూ శాఖలో మాత్రం చలనం కలగడం లేదు. దీనికి తోడు జిల్లా పరిధిలోని రామన్నపేట, చౌటుప్పల్, ఆత్మకూరు(ఎం), తుర్కపల్లి, రాజాపేట, గుండాల తదితర మండలాల్లో చెరువులు, కుంటలు కొంతమంది భూస్వాములు ఆక్రమించుకోవడంతో పాటు కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు సైతం పట్టా భూముల ముసుగులో చెరువు శిఖం భూములను కబ్జా చేస్తూ రియలేస్టేట్ వ్యాపారులు అనధికారిక వెంచర్లకు శ్రీకారం చుడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వాస్తవంగా ఇరిగేషన్ శాఖ అధికారులు జిల్లా పరిధిలోని చెరువుల, కుంటల శిఖం భూముల్లో ఎఫ్‌టీఎల్ సామర్థ్యాన్ని ఇరిగేషన్ శాఖ అధికారులను గుర్తించి హద్దురాళ్ళను నిర్ణయించాల్సి ఉంది. ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్ధేశించిన హద్దుల్లో సెంటు భూమి ఆక్రమణకు గురికాకుండా దృష్టి సారించాల్సిన రెవెన్యూ శాఖ మాత్రం అటు వైపు కన్నెత్తి చూసిన పాపాన పోకపోతుండడంతో యద్దేశ్చగా చెరువులు అన్యాక్రాంతం జరుగుతూనే ఉన్నాయి. గుండాల మండలంలోని వెల్మజాల, పెద్దపడిశాల, గుండాల, సుద్దాల గ్రామంలో గల చెరువులు దర్జాగా అన్యాక్రాంతం జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు విలువైన చెరువు, కుంట శిఖం భూములను కాపాడేందుకు అక్రమార్కులపై ఏ మేరకు కొరడా జులిపిస్తారో వేచి చూడాల్సిందే.



# మాఫీపై మల్ల గుల్లాలు

మొదటి పేజీ తరువాయి

లోక్సభ ఎన్నికల సందర్భంగా ప్రచార సభల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తానని రైతులకు మరోసారి గుర్తు చేశారు. భగవంతుడి సాక్షిగా రుణమాఫీ చేసి తీరుతానని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వము రుణమాఫీపై మల్ల గుల్లాలు పడుతుంది. కసరత్తు ప్రారంభించింది. రైతులకు ఇచ్చిన హామీ నిలుపుకోకపోతే అబాసు పాలవుతామని ప్రభుత్వము అనుకుంటుంది. ఎలాగైనా రుణమాఫీ చేసి తీరేందుకు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ ఖజానాపై భారం పడినప్పటికీ ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే రైతుల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వము భావిస్తూ మాఫీకి చర్యలు తీసుకుంటుంది. గత ప్రభుత్వం మాదిరిగా మాటలు చెప్పకుండా చేతల్లో చేసి చూపించాలని ప్రభుత్వము గట్టి నిర్ణయంతో ఉంది. ఈ క్రమంలో రుణమాఫీకి సంబంధించి విధి విధానాలను తయారు చేసే పనిలో ప్రభుత్వము, అధికారులు నిమగ్నమయ్యారు. ఈ మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రుణమాఫీకి అర్హులైన రైతుల వివరాలను సేకరించే పనిలో ఉన్నారు. ఎంతమంది రుణాలు తీసుకున్నారు, ఎంతమంది చెల్లించారు, రుణమాఫీకి అర్హులు ఎంతమంది తదితర వివరాలను సేకరిస్తున్నారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయాలంటే జూలై 15 నుంచి ప్రక్రియను ప్రారంభించేందుకు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఒకేసారి చేయాలంటే ప్రభుత్వంపై మోయలేని భారం పడుతున్న నేపథ్యంలో దశలవారీగా చేస్తే కొంతమేరకు ఆర్థిక సమస్యను అధికమించవచ్చని ప్రభుత్వము భావిస్తుంది. గత ప్రభుత్వము విడతల వారీగా రుణమాఫీ చేసినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిని అవలంబించేందుకు సన్నాహాలు చేస్తుంది. ముందుగా రూ.50వేలు, ఆ తర్వాత రూ.75వేల రుణమాఫీ చేసే విధంగా యోచిస్తుంది. ఇప్పటికే ప్రభుత్వం తీసిన లెక్కల ప్రకారం ఎక్కువ శాతం మంది రైతులు లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో దశలవారీగా మాఫీ చేసి రైతులకు ఇచ్చిన హామీని నిలుపుకునేందుకు ప్రభుత్వము కసరత్తు చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీకి రూ.35వేల కోట్లు అవసరమని ప్రభుత్వం అంచనా వేసింది. రైతు భరోసాకు రూ.10,500 కోట్లు, రైతు బీమా, పంటల బీమాకు రూ.4,000 కోట్ల అవసరమని అంచనా వేశారు. సదరు పథకాల అమలకు సుమారు రూ.50వేల కోట్లు అవసరమని భావించిన ప్రభుత్వం దశలవారీగానే రుణమాఫీ చేస్తే బాగుంటందనే నిర్ణయానికి వచ్చింది. భారం తగ్గించుకునే మార్గాలపై దృష్టి పెట్టడంతో పాటు నిధులను సమకూర్చుకునేందుకు మార్గాలను సైతం అన్వేషిస్తుంది. కోట్ల రూపాయలతో కూడుకున్న పని కావడంతో ఆదాయ మార్గాలను వెతుక్కుంటుంది. నిర్ణయించిన సమయంలో రుణమాఫీ చేయకపోతే రైతుల నుండి వ్యతిరేకత రావడంతో పాటు ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీపై దుమ్మెత్తి పోసే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వము రుణమాఫీపై మల్లగుల్లాలు పడుతుంది. పలు రాష్ట్రాల్లో రుణమాఫీ అమలు తీరును అధికారులు పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా ఆర్థిక శాఖ అధికారులు ఇదే పనిపై ఉన్నారు. మహారష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలలో రుణమాఫీ అమలు తీరును ఆర్థిక శాఖ అధికారులు తెలుసుకుంటున్నారు. పూర్తిస్థాయి అధ్యయనం అనంతరం విధివిధానాలను ఖరారు చేయనున్నారు. రుణమాఫీ, రైతు భరోసా, కిసాన్ సమ్మాన్ నిధి, రైతు బీమా, పంటల బీమా పథకాల అమలకు భారీగా నిధులు అవసరం ఉండడంతో ఆచితూచి అడుగు వేసే పనిలో ప్రభుత్వం ఉంది. అర్హులైన వారికి రుణమాఫీ చేసేందుకు అధికారులు పలు ప్రతిపాదనలను అందజేస్తున్నారు. పాస్ బుక్కులు, రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకోవాలని అధికారులు ప్రభుత్వానికి సూచించారు. పంట రుణాల మాఫీపై త్వరలో మంత్రివర్గము సమావేశమై చర్చించి నిర్ణయం తీసుకోనుంది. ఈ లోపు వ్యవసాయ శాఖ అధికారులు 2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతుల వివరాలను, జాబితాలను బ్యాంకుల నుండి తెప్పించుకునే పనిలో ఉన్నారు. రెండు మూడు రోజుల్లో వివరాల సేకరణ పూర్తి కానుంది క్యాబినెట్ సమావేశంలో ఎంత మంది రైతులు రుణమాఫీకి అర్హులు చర్చించి విధి విధానాలు రూపొందించి మాఫీకి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎంతమంది రైతులు రుణమాఫీకి అర్హులు అధికారులు లెక్కలు తీస్తున్నారు. ఆదాయపన్ను చెల్లించే వారికి, ఉద్యోగులకు ఈ పథకము నుండి మినహాయింపు ఇవ్వనున్నట్లు సమాచారం. అన్ని విషయాలు మంత్రివర్గ సమావేశంలో సమగ్రంగా చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటారు. రైతుబంధు పథకం కింద ఎంతమంది రైతులు లబ్ధి పొందుతున్నారో రుణమాఫీ విషయంలో కూడా కొద్ది తేడాతో అంతే మంది రైతులు లబ్ధి పొందే అవకాశం లేకపోలేదు. పట్టాదారు పాసుపుస్తకాలు లేని రైతులకు మాత్రం పథకం వర్తించదు. 2018 డిసెంబర్ 12 నుంచి తీసుకున్న పంట రుణాలు, రెన్యువల్ అయిన వాటికి రుణమాఫీ అమలు చేయాలని ప్రభుత్వము భావిస్తున్నట్లు సమాచారం. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ప్రభుత్వము నిర్ణయించిన సంవత్సరం, తేదీ నుండి ఎంతమంది రుణమాఫీకి అర్హులో రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయి లెక్కలు తేలనున్నాయి. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీలను నిలుపుకునేందుకు ఆదాయ వనరులను సమకూర్చుకునే దిశగా ముందుకు సాగుతుంది. రుణమాఫీని ప్రకటించిన గడువులోగా చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తుంది.

# గంజాయి విక్రయిస్తున్న 12మంది అరెస్ట్





-6కిలోల గంజాయి, 46వేల నగదు స్వాధీనం

-వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, జూన్ 17 ప్రభాతవార్త

ఏపిలోని పాడేరు నుండి అక్రమంగా గంజాయి తెచ్చి మిర్యాలగూడ, దామరచర్ల పరిసరాల్లో విక్రయిస్తున్న 12మంది ముఠా సభ్యులనుసోమవారం వాడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి రాజశేఖర్‌రాజు వివరాలు వెల్లడించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఏపిలోని దాచేపల్లి మండలకేంద్రానికి చెందిన సాకేటితిరునతి నారంనాయుడు, సాకేటి పోలి నాయుడులు ఇద్దరు తండ్రి కొడుకులు. వీరు ఏపిలోని పాడేరు నుండి బాజ్జి అనే వ్యక్తి వద్ద నుంచికిలో ప్యాకెట్లుగా గంజాయి కొనుగోలు చేసి రైలుమార్గంలో తెచ్చే వారు. కిలోలుగా తెచ్చిన గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసివాటిని తమ ఏజెంట్లు ద్వారా దామరచర్ల, మిర్యాలగూడ పట్టణ పరిసరాలలో యువతకు క్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సోమవారం దామరచర్ల మండలం బొత్తలపాలెం రైల్వే అండర్‌పాస్ వద్ద అనుమానితులుగా ఉన్నట్లు అందిన సమాచారం మేరకు మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు అధ్వర్యంలో అకస్మిక దాడి చేయగా 12మంది గంజాయి విక్రయ ముఠా పట్టుబడిందన్నారు. వారి వద్ద నుంచి 6కిలో గంజాయి,రూ.46వేల నగదు, 3 ద్విచక్రవాహనాలు, 12సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని పై ఇద్దరితో పాటు అడవిదేవులపల్లి, ముదిమాణిక్యం గ్రామానికి చెందిన కొంగ ప్రకాష్, శూన్యంపాడ్‌కు చెందిన నందిపాటి నవీన్, దామరచర్లకు చెందిన సిగపట్ల మహేష్, కలిమెల కిషోర్, తురక రమేష్,మిర్యాలగూడకు చెందిన సంగోజు కార్తీక్, జగతికుమార్, కోటేష్, షేక్ ఖాజా, రమేష్ నాయక్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఐలు సుధార్, నాగార్జున, ఎస్‌ఐలు ఇరుగు రవికుమార్, విజయ్‌కుమార్, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా లక్ష్మీనారాయణ స్వామి మహాయజ్ఞం

కట్టంగూర్, జూన్ 17, ప్రభాతవార్త

లోక సుభిక్షం కోసం మండలకేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీలక్ష్మీ నారాయణస్వామి వారి ఆలయంలో సంకల్పించిన వార్షిక శ్రీలక్ష్మీ నారాయణ స్వామి వారి ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగు తోంది. అత్యంత పుణ్యదాయకంతోపాటు మహిమాన్వితమైన ఈ మహాయాగ కతువును ఏడాదిపాటు నిర్వహించడం అత్యంత విశేషం. సోమవారం 25వ నిర్జల ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. తొలుత శ్రీ లక్ష్మీనారాయణస్వామి మూలవిరాట్‌తో పాటు ఉత్స వ విగ్రహాలు, కనకదుర్గ అమ్మవారు, శివలింగాలకు ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. వేద బ్రాహ్మణుడు, పంచాంగ కర్త రామడుగు అశ్విన్ కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో మహా యాగాన్ని మంత్రోచ్ఛరణల మధ్య జరిపించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమం ఎంతో విశేషమైన ఫలితాలను ఇస్తుందని, ఇంతటి మహిమాన్వితమైన యాగాన్ని మన గ్రామంలోని ఆలయంలో ఏడాది పాటు నిర్వహించడం అత్యంత అరుదైన విషయంగా చూడాలన్నారు. ఈయాగ



నిర్వహణ వల్ల గ్రామం, దేశం సుభిక్షంగా వర్ధిల్లాడంతో పాటు లోక కళ్యాణం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో భక్తులు ఇల్లెందుల రామమూర్తి సంధ్య దంపతులు కొత్త శోభ,గుడిపాటి పద్మ,గుండు రూప, కోమటి సుశీల, భవిరిశెట్టి ప్రవళిక, కాపుగంటి రాజ్యం, బండారు అరుణ్ కుమార్, ఇల్లందుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మఠంపల్లి జూన్ 17 ప్రభాతవార్త



మండలంలోని అవిరేనికుంటతండా గ్రామ శివారులో హిటాచ్ డ్రైవర్‌గా పని చేస్తున్న వ్యక్తి అనుమానాస్పద స్థితిలో హిటాచ్‌కు ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి మఠంపల్లి ఎస్ఐ వీరాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా వటి ్టచెరుకూరు మండలంతాళ్లపాడు గ్రామానికి చెందిన తన్నీరు శివన్నారాయణ (30) ప్రొక్లయిన్ ఆపరేటర్‌గా అవిరేనికుంటతండా గ్రామశివారులో పని చేస్తునా ్నడు. కుటుంబ సమస్యల కారణంగా లుంగీతో హిటాచ్‌కు ఉరి వేసుకొని అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడు. అతని తల్లి తన్నీరు రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 17 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల వ్యాప ్తంగా సోమవారం బక్రీద్ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. జనగాం గ్రామంలోని ఈద్గా వద్ద ముస్లీం సోదరులు సామూహిక ప్రార్ధనలు చేశారు. దేశంలో శాంతి సామరస్యాలు వెల్లివిరిసాలని కోరుకున్నారు. ఈ వేడుకలకు ఎస్ఐ జగన్, టి.పిసిసి జాయింట్ సెక్రటరీ మహ్మద్ రజాక్‌లు పాల్గొని ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు ఎస్‌కె.బడేసాబ్, మైనార్టీ సెల్ నాయకులు ఎండి.కాలేక్, ఉస్మాన్, ఎజాస్, కరీం, కాసీం, అహ్మద్, సలీం, ఫెరోజ్, ఆదిల్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అయిటిపాములలో ఘనంగా శివపార్వతుల కల్యాణం

కట్టంగూర్, జూన్ 17,ప్రభాతవార్త



మండలంలోని అయిటిపాములలో గత రెండేళ్ల క్రితం నిర్మించిన శ్రీసీతారామంజనేయ శివ చెన్నకేశవ ఆలయ మూడవ వార్షికోత్స వాన్ని సోమవారం కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామునుంచే పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. హోమం, అభిషేకాలు, శివపార్వతుల కల్యాణోత్స వాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈసందర్భంగా పెద్దఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చౌగోని నాగరాజుగౌడ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మాజీ సర్పంచి బెజవాడ సరోజనసైదులుగౌడ్, లక్ష్మారెడ్డి, కొండ సత్తయ్య, రవి, వంశీ తదితరులు పాల్గొన్నారు.


## నేడు మండల సర్వసభ్య సమావేశం

పెన్‌పహాడ్,17జూన్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నెమ్మాది భిక్షం అధ్యక్షతన నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించ నున్నట్లు ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు తెలిపారు.సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల, గ్రామ స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు సకాలానికి హాజరు కావాలని ఆయా శాఖలకు సంబందించిన అధికారులు తగిన సమాచారంతో విచ్చేసి సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలపై స్పందించాలని, సమస్యల పరిష్కారానికి తగిన సమాధానం అందించాలని కోరారు. దీంతోపాటు గత సమావేశంలో సభ దృష్టికి వచ్చిన సమస్యలపై అధికారులు చేపట్టిన చర్యల గురించి భవిష్యత్తులో తలెత్తే సమస్యలపై అధికారులు దృష్టి సారించాలన్నారు.

## డిండిలో ఘనంగా బక్రీద్ వేడుకలు

డిండి, జూన్ 17,ప్రభాతవార్త



మండలవ్యాప్తంగా బక్రీద్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. త్యాగాల ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు దానం చేశారు. అదేవిధంగా కబరుస్తాన్‌లో చనిపోయిన బంధుమిత్రుల సమాధులపై పూలు వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

**కట్టంగూర్‌లో....** త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని కట్టంగూర్ మండలకేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలల్లో ఘనంగా నిర్వహించారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా పలువురు ముస్లిం సోదరులకు స్థానిక ప్రజాప్రతినిధులు,శుభాకాంక్షలు తెలిపారు.

## యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలి

...మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుదాకర్‌రెడ్డి

**నూతనకల్,17జూన్,ప్రభాతవార్త:**



యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకుని జీవితంలో అభివృద్ధి పథంలో పయనించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం లో ప్రొప్రైటర్ నవీన్ ఏర్పాటు చేసిన భవాని బ్యాటరీ హ్యాండ్ ఎలక్ట్రికల్ వర్క్స్ షాప్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్య క్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, నాయకులు జటంగి గణేష్‌యాదవ్, బంటు బద్రి, సాయి,మహేష్,మురళి, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

చౌటుప్పల్, జూన్ 17 ప్రభాతవార్త






చౌటుప్పల్ మండల వ్యాప ్తంగా గురువారం బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఈద్గాల వద్దకు ముస్లీం సోదరులు చేరుకుని సామూహికంగా ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ప్రార్ధనల అనంతరం వివిధ పార్టీల నాయకులు ఈద్గా వద్దకు చేరుకుని ముస్లీం సోదరులకు బక్రీద్ సుభాకాంక్షలు తెలిపారు. ఈ క్యాక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి, పాలా ్వయి శ్రవంతిరెడ్డి, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, నర్సి ంహా, ముస్లీం సోదరులు మహ్మద్ బాబా షరీఫ్, మహ్మద్ మీర్ అంజద్ అలీ, చోటేబాబా, ఖయ్యూం, రహీం తదితరులున్నారు.

## స్నేహితునికి ఆర్ధిక సహాయం అందజేత

బీబీనగర్, జూన్ 17 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రంగాపురం గ్రామానికి చెందిన తమతో చదువుకున్న తన స్నేహితుడు కావలి ప్రవీణ్ అనారోగ్యంతో బాదపడుతున్న విషయం తెలుసుకున్న తోటి చిన్ననాటి స్నేహితులు తమవంతుగా సమకూర్చిన రూ.30 వేల ఆర్ధిక సహాయాన్ని సోమవారం అందజేశారు. తమతో చదువుకున్న వారిలో ఏ ఒక్కరు ఆపదలో ఉన్నా వారిని ఆదుకునేందుఎకు ముందుకు వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుశంగల మురళి, టి.రాజు, ఎండి.జహాంగీర్, మనోజ్, రాజేష్, ఉదయ్, వణేష్, రమేష్, వెంకటేశం, శివశంకర్, శ్రీకాంత్ తదితరులున్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

## -బక్రీద్ సందర్భంగా ఈద్గాలో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

**కోదాడ ప్రభాతవార్త:**



త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాదర్ రషాదీ అన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని సాలార్జంగ్ పేట ఈద్గా మైదానంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆయన ఆధ్యాత్మిక భావాలను ప్రబోధించారు. మత గ్రంథం ఖురాను అనుసరించి స్తోమత ఉన్న ప్రతి ముస్లిం తన సంపదలో కొంత భాగాన్ని త్యాగం చేయాలన్నారు. దైవాజ్ఞను శిరసావాహించడానికి ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం సలే అల్లాహు సల్లెం కన్న కొడుకును బలి చేయడానికి సిద్ధమయ్యారని, ఆ త్యాగానికి దైవం ప్రసన్నత చెంది ఆకాశము నుండి గొర్రె పొట్టేలును భూమిపైకి కుర్బానీ ఇవ్వమని పంపించారని పండుగ చరిత్రను వివరించారు. ఇస్లాం సిద్ధాంతం ప్రకారం సమైక్యతను సహోదర భావాన్ని అందరూ అనుసరించాలన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరికొకరు అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు పలు పార్టీల రాజకీయ నాయకులు, అధికారులు, ముస్లింలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ పాలకవర్గం ఆధ్వరనంయలో ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ ప్రార్థనలో స్థానిక కౌన్సిలర్ షేక్ మదర్ సాహెబ్, మత పెద్దలు మౌలానా మహమ్మద్, అహ్మద్, నద్వి, ముస్లిం మైనార్టీ నాయకులు భాజాన్, ఖాజా మైనుద్దీన్, బాగ్దాద్, బాబా, అలీ భాయ్, ముస్తఫా, మజహార్ సయ్యద్ బాగా, గ్రంథాలయ చైర్మన్ రహీం తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో ఘనంగా బక్రీద్

**నడిగూడెం,జూన్17, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో సోమవారం బక్రీద్ పర్వదిన వేడుకలు ఘనంగా ముస్లింలు జరుపుకున్నారు. స్థానిక ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగానికి ప్రతీక బక్రీద్ అన్నారు. అజ్రత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా బక్రీద్‌ను జరుపుకుంటారని మత పెద్దలు తెలియజేశారు. ఐక్యత, విశ్వసానికి కరుణ, భక్తి బావానికి ప్రత్యేకం బక్రీద్ అన్నారు. ఈద్గాల వద్ద పండుగ ప్రాధాన్యతను మత పెద్దలు తెలియజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు ముస్లీంలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. మసీదుల్లో కూడా ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.

## ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి జన్మదిన దినోత్సవ వేడుకలు

**నడిగూడెం,జూన్17, ప్రభాతవార్త :**



కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు సోమవారం మండల కేంద్రమైన నడిగూడెంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ .. రాజకీయంగా మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి పద్మావతిరెడ్డి చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ గుండు శ్రీనివాస్, ఎంపీటీసీ గుండు శ్రీను, పీఏసీఎస్ చైర్మన్‌లు గోసుల రాజేష్, డైరెక్టర్ రమేష్, నాయకులు మల్లేష్‌యాదవ్, లింగారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కిన్నెర నాగయ్య, భిక్షపతి, సతీష్, వీరయ్య, గున్నా శ్రీనివాస్, బాణాల నాగరాజు, సుధీర్, గుండు విజయరామారావు, సతీష్, సైదులు, గోపినాధ్, విజయ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**మునగాల ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ముకుందాపురం ఇందిరా వృద్ధాశ్రమంలో సోమవారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కేతిరెడ్డి మోహన్ రెడ్డి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి లో పద్మావతి రెడ్డి తమదైన శైలిలో ప్రజలకు సేవలందిస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి అభివృద్ధిలో ముందు ఉంచుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, కర్నాటి రవీందర్ రెడ్డి, జంగిలి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**కోదాడ ప్రభాతవార్త:**



కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలు, బాలింతలు, రోగులకు బ్రెడ్, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కోదాడ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, తోగాగ్రాయి వేనుగోపాల స్వామి, ఆలయ చైర్మన్ అమరనాయుని వెంకటేశ్వరరావు, కాపుగల్లు మాజీ సర్పంచ్ తొండపు సతీష్, కాపుగల్లు పీఏసీఎస్ చైర్మన్ సూర్యం, విజయభాస్కర్, వేనేపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**మునగాల ప్రభాతవార్త:**

బక్రీద్ వేడుకలు పురస్కరించుకొని మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా నిరవ్హఇంచారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన చేశారు. త్యాగానికి సత్యానికి ప్రతీకైనా బక్రీద్ వేడుకలను ముస్లింలు సమైక్యత సోదర భావం కలిగి ఉండాలని కోరుకుంటూ పేదలకు ఆహార పదార్థాలు అందించారు. అనంతరం ముస్లింలకు పలువురు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి సైదా నాగుల్ మీరా, జానీ, రంజాన్ వహీద్, రహం, ఫహీమ్, నయీమ్, నాగుల్ పాషా, జానీ మియా, ముస్తఫా అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలపై లోపించిన పర్యవేక్షణ

**నడిగూడెం,జూన్17, ప్రభాతవార్త :**

ప్రైవేటు పాఠశాలలపై అధికారుల పర్యవేక్షణ లోపించిందని మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానికంగా మాట్లాడుతూ .. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించడంలో అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఫీజుల వసూళ్ళలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు దండు కుంటున్నాయని అన్నారు. ప్రైవేటు పాఠశాలలపై అధికారుల నిఘా కరువైందని అన్నారు. విద్యా హక్కు చట్టం -2009 సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తుండడంలో తల్లిదండ్రులు కూడా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యాశాఖ మౌనం వహించకుండా అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించే చర్యలు అదికారులు చేపట్టాలని ఆయన కోరారు.

## ఘనంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి జన్మదిన వేడుకలు

**అనంతగిరి ప్రభాతవార్త:**



అనంతగిరి మండలంలో ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, గుర్రం వెంకటరెడ్డి, అనంతగిరి మాజీ సర్పంచ్ వెన్నెపల్లి వెంకటేశ్వర్లు, అనంతగిరి మాజీ ఎంపీటీసీ ఈదుల కృష్ణయ్య, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, మొగలైకోట గ్రామ శాఖ కిరణ్ రెడ్డి, మొగలైకోట మాజీ ఉపసర్పంచ్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు

**కోదాడ ప్రభాతవార్త:**

పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు ఆధ్వర్యంలో శాసన సభ్యురాలు ఎన్.ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్, డీసీసీ ఉపాధ్యక్షులు పార సీతయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు భారీగా తరలివచ్చిన కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకోని కోదాడ నియోజకవర్గ ప్రజలకు మరింత కాలం వారు సేవలు అందించాలని ఆకాంక్షించారు.



# ఎన్నికల హామీలను అమలు చేయాలి

**చిట్యాల, జూన్ 17, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఐఎం పార్టీ కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య భవనంలో సోమవారం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు లేవనే సాంకేతిక కారణాలు చూసి అమలు చేయడం లేదని అన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో చేసిన తప్పులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేయకుండా రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి అమలు చేయాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీని ఒకేసారి అమలు చేయాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసాను అమలు చేయాలని, వడ్లకు దొడ్డు, సన్నాలు అని తేడా లేకుండా ప్రతి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వాలని, ఉచిత బస్సు ప్రయాణాల వల్ల మహిళలు పడే ఇబ్బందులు అధిగమించడానికి బస్సుల సంఖ్యను పెంచి అన్న బస్సు స్టాపుల్లో బస్సులు ఆపాలని, ప్రజల ఆగ్రహానికి గురి కాకకుండే మౌలికపరమైన సమస్యలను పరిష్కరించి ఇచ్చిన



హామీలను అమలు చేయాలని అన్నారు. ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పోరాటాల నిర్వహిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, స్థానిక నాయకులు శీల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ

**నార్కట్‌పల్లి, జూన్ 17 ప్రభాతవార్త**



మహమ్మదీయులు జరుపుకునే ముఖ్యమైన పండుగలలో రెండో అతి పెద్ద పండుగ ఈద్-ఉల్-అదా బక్రీద్ పండుగ.ఇస్లామిక్ కాలమానినిలో 12వ నెల 10వ రోజున ఈ పండుగను జరుపుకుంటారు.మహమ్మద్ ప్రవక్త దైవ ప్రీతి కోసం చేసిన త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ప్రతీ ఒక్కరూ భక్తి శ్రద్ధలతో ఆచరిస్తారు.బక్రీద్ సందర్భంగా మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కుల మత విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ మతసామరస్యంతో మెలుగూ శాంతి సౌభృత్వాలతో కలిసి మెలిసి ఉండాలని మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య అన్నారు.సోమవారం ఆయన వివిధ పార్టీల నాయకులతో కలసి ఉద్గాకు వెళ్ళి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు చింతపల్లి బయ్యన్న, ఐతరాజు యాదయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, దూదిమెట్ల వెంకన్న,జాల సైదులు, ఎస్‌కె.సమ్మద్, శబ్బీర్ అలీ, దాదర్‌సాబ్, తొలుసూరి నర్సింహ్మా, మన్సూర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవస్థానం దుకాణాలకు బహిరంగ వేలం

**చిట్యాల రూరల్, జూన్ 17, ప్రభాతవార్త :**
చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము వద్ద 2024 25 సంవత్సరానికి కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, లడ్డు, పులిహోర ప్రసాదములు అమ్మకం, కొబ్బరి చిప్పలు సేకరించుకొను హక్కుకై ఈనెల 20వ తేదిన గురువారం రోజున ఉదయం గం.11.30 ని.లకు దేవస్థాన కార్యాలయం నందు టెండర్, బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు



ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదలచిన వారు 21.06.2024 నుండి 20.06.2025 (1 సంవత్సరం) కాలపరిమితికి గాను రూ. 2లక్షలు విలువ గల డిడి లేదా నగదును మేనేజర్, శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వెలిమినేడు, చిట్యాల మండలం, నల్లగొండ జిల్లా పేరిట ఏపిజివి బ్యాంక్ వెలిమినేడు బ్రాంచిలో డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు.

## నేడు దేవాలయ మొదటి వార్షికోత్సవం

**పెన్‌పహాడ్,17జూన్,ప్రభాతవార్త:**




మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో గత సంవత్సరం నిర్మించి ప్రారంభించిన శ్రీ సీతారామచంద్ర స్వామి,శివాలయం ,దుర్గాభవాని దేవాలయం మొదటి వార్షికోత్సవం నేడు వేదపండితులు ఇరువంటి హరిప్రసాద్ శర్మ చేతులమీదుగా నిర్వహిస్తుండగా, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ నిర్మాణకర్త బిట్టు నాగేశ్వర్‌రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని తోరణ అలంకరణ అగ్నిహోమం,జలాభిషేకం,దేవతామూర్తులకు నూతన వస్త్రాలంకరణ,బాజా భజంత్రీలు, కోలాటాలమధ్య జరుగుతుందని తెలిపారు.నూతన దేవాలయ నిర్మాణం జరిగిన సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవం అంగరంగవైభవంగా భక్తుల కన్నుల పండుగగా నిర్వహిస్తున్నామన్నారు.ధూపహాడ్ గ్రామ ప్రజలతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొంది,తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్ ఆయిల్ మొక్కల మెయింటెనెన్స్ నిధులు విడుదల చేయాలి

..కాసాల

**చండూరు,17జూన్,ప్రభాతవార్త:**



ఫామ్ ఆయిల్ మొక్కలు నాటుకున్న రైతులకు అందివ్వాల్సిన మెయింటెనెన్స్ నిధులను సకాలంలో విడుదల చేయాలని బిజెపి కిసాన్ మోర్చా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి కోరారు.సోమవారం ఆయన చండూరు మండల కేంద్రంలో పలువురు రైతులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఫామ్ ఆయిల్ మొక్కలు నాటుకున్న రైతులకు నాలుగు సంవత్సరాల వరకు ఎకరానికి 4200 చొప్పున ప్రతి సంవత్సరం మార్చిలోగా ప్రభుత్వం అందించే మెయింటెనెన్స్ నిధులు సకాలంలో రైతులకు ఇవ్వడం లేదని తెలిపారు.ఈ విషయమై ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు మాదగోని నాగార్జున,దేప ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## నకిరేకల్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్, జూన్ 17,ప్రభాతవార్త**



నియోజకవర్గకేంద్రమైన నకిరేకల్‌తోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయా మసీదుల్లో ముస్లింలు పాల్గొని ప్రత్యేక నమాజ్‌లను చేశారు. అదే విధంగా నకిరేకల్ పట్టణంలోని ఈద్గాలలో ప్రార్థనలలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాలొన్ని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ స్వార్థం, అసూయ, రాగద్వేషాలులేని త్యాగనిరతిని వ్యాపింపజేయడమే బక్రీద్ అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సహోదర భావాన్ని అందరూ అనుసరించాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో టిపిసిసి మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియాలో దైద రవీందర్ జన్మదిన వేడుకలు

**నకిరేకల్, జూన్ 17,ప్రభాతవార్త**



టిపిసిసి నాయకులు దైద రవీందర్ జన్మదిన వేడుకలను సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. రామన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు గట్టు నరేందర్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు గట్టు మత్స్యగిరి మంద సాయికుమార్, రాజు, బన్నీ, నవీన్, వెంకటేష్.పవన్, సుబ్రహ్మాణ్యం పాల్గొన్నారు.

## పేదలపాలిట ఆపన్నహస్తం దైద రవీందర్

**నకిరేకల్, జూన్ 17,ప్రభాతవార్త**



నిరుపేద కుటుంబాలపాలిట ఆపన్నహస్తం టిపిసిసి నేత దైద రవీందర్ అని పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం టిపిసిసి నేత దైద రవీందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు.ఈసందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీచేయడంతోపాటు వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్,సతీష్, సురేష్, నక్షత్ర, అశ్విన్, నాగరాజు, సైదులు, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఎస్సై చల్లని (ధర్మ) రాజు

**నిజాయితీ, నిబద్ధతతో పని చేసిన ఎస్.ఐ**
**వెంకటాపూర్ మండల ప్రజలు, అధికారులు వివిధ రాజకీయ నాయకులు, మీడియా మన్ననలు**

*ములుగు, జూన్ 17, ప్రభాతవార్త :* నిజాయితీ, నిబద్ధతకు మారుపేరుగా ఉంటూ ప్రజల మన్ననలు పొందిన కొంత మంది పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌లలో వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు ఒకరు. అతి తక్కువ కాలం కేవలం 9 నెలలు ఎంతో సమర్ధవంతంగా, నిబద్ధతతో, నిజాయితీగా పనిచేసిన ఆయన ఆదివారం బదిలీ అయ్యారు. ఆయన పనిచేసిన తొమ్మిది నెలల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అర్థం చెప్పి పోలీసులంటే ప్రజల పట్ల గౌరవం పెరిగేలా పనిచేశారు. భూపాలపల్లి జిల్లాలో సుమారు 10 సంవత్సరాలు పనిచేసి అటు అధికారులు, ప్రజల మన్ననలు పొందిన ఎస్సై చల్లా రాజు అక్టోబర్ 2023 లో భూపాలపల్లి జయశంకర్ జిల్లా నుండి ములుగు జిల్లా వెంకటాపూర్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. వెంకటాపూర్ ఎస్సైగా విధుల్లో చేరిన కొద్ది రోజుల్లోనే ప్రజలతో మమేకమై మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన పనిచేసిన తొమ్మిది నెలల కాలంలో క్రైం రేటు తగ్గించడమే కాకుండా, వివిధ కారణాలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారికి మొదట కౌన్సిలింగ్ చేసి వారిలో అవగాహన, చైతన్యం కలిగించే వారు. ఎంతో కోపతాపాలతో వచ్చిన వారైనా ఆయన చేసే కౌన్సిలింగ్‌కు ముగ్ధులై పోయేవారు. మండల ప్రజలు ఆయన నిబద్ధతకు, నిజాయితీకి ఆయనను చల్ల (ధర్మ) రాజు, చల్లని రాజు అని పిలుచుకునే వారంటే ఆయనకు ప్రజల్లో ఎంత మంచి పేరుందో అర్థం చేసుకోవచ్చు. ఆయన పనిచేసిన పీరియడ్‌లో అసెంబ్లీ ఎన్నికలు, లోక్ సభ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. తన మండలంలో జరిగిన ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకున్నారు. మండలంలో గుడుంబా, గుట్కా లతో పాటు మాదక ద్రవ్యాల ను అరికట్టడంలో తన వంతు పాత్ర పోషించారు. పంచాయతీ రాజ్, గ్రామీణ శాఖా మంత్రి సీతక్క, అప్పటి కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ డా. శబరీష్‌ల ఆదేశం మేరకు ప్రధానంగా వెంకటాపూర్ మండలంలో ఉన్న 7 గుంపుల గుత్తికోయల పై దృష్టి పెట్టి వారికి విద్య, వైద్యం అందేలా కృషి చేశారు. మండలంలో ఏ గ్రామం నుండైనా ఫిర్యాదు





అందితే ఫీల్డ్ మీదికెళ్లి క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టడం ఆయన నైజం. ములుగు ప్రాంతం ఒకప్పుడు వివిధ నక్సల్స్ గ్రూపులక నెలవు కావడం ఆ తరువాత మావోయిస్టులు తప్పా దాదాపు అన్ని గ్రూపులు కనుమరుగు కావడం జరిగింది. ప్రక్కనే ఉన్న చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో నక్సల్స్ ప్రాబల్యం అధికంగా ఉన్న కారణంగా ములుగు జిల్లాలో కూడా వారి కదలికలు ఉండేవి. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై రాజు వెంకటాపూర్ మండలంలోని అటవీ ప్రాంతంలో నిత్యం గాలింపు చర్యలు చేపడుతూ అసాంఘిక శక్తుల చర్యలకు అడ్డుకట్ట వేశారు. ఇసుక మాఫీయా, మట్టి దందాల పై కూడా దృష్టి పెట్టి వాటిని నియంత్రించడంలో సక్సెస్ అయ్యాడు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు మారేడు గొండ చెరువు తెగి పోగా ఏర్పడ్డ ఇసుక మేటలను కొంత మంది స్మగ్లర్లు రాత్రి పూట లారీల్లో అక్రమంగా తరలిస్తుండగా లారీలను పట్టుకొని కేసులు నమోదు చేసి, ఇసుక అక్రమ రవాణను అరికట్టారు. దీనితో పాటు ఇటీవల ములుగు జిల్లా ఎస్పీ డా. శబారీష్ గోదావరి ఇసుక రవాణలో లారీల్లో ఓవర్ లోడ్‌తో పోయే లారీలను రాత్రి పూట పట్టుకొని కేసులు నమోదు చేయడంతో పాటు లారీల యజమానులకు అక్రమంగా ఇసుక రవాణ చేయవద్దని సూచించారు. అలాగే గుడుంబా తయారీ చేసే తండాలపై దాడులు చేసి గుడుంబాను అరికట్టడంతో పాటు వారిలో గుడుంబా త్రాగితే, గుట్కాలు తింటే వచ్చే దుష్పలితాలను ప్రజలకు వివరించి వారిలో అవగాహన కల్పించారు. మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో స్వంత చెల్లిపై గొడ్డలితో దాడి చేసి అతి కిరాతకంగా నరుకగా సమాచారం అందుకున్న ఎస్సై కేవలం పది నిమిషాల్లోనే సంఘటన స్థలికి చేరుకొని రక్తపు మడుగులో కొన ఊపిరితో ఉన్న సదరు వికలాంగురాలైన మహిళను వరంగల్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేయించి ప్రాణం పోశారు. ఆ కుటుంబంలో ఇద్దరు మహిళలు కూడా వికలాంగులు కావడం, ఒక వృద్ధురాలు ఉండటంతో అప్పుడప్పుడు వారి ఇంటికి వెళ్లి వారిలో మనో ధైర్యం నింపారు. అలాగే మండలంలోని ఓ గ్రామానికి చెందిన భార్య భర్తలు హైదరాబాద్‌లో ఇద్దరు ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నేపథ్యంలో ఏర్పడ్డ కుటుంబ కలహాల కారణంగా సుమారు 5 నెలల పాటు విడివిడిగా ఉండగా, ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఎస్సైని ఆశ్రయించగా వారిద్దరికి కౌన్సిలింగ్ నిర్వహించి ఇద్దరిని తిరిగి సుఖంగా జీవనం సాగించేలా చర్యలు తీసుకున్నారు. ఇటీవల వెంకటాపూర్ మండల కేంద్రంలో జరిగిన ఓ హత్య కేసులో మృతుడి రక్త సంబంధీకులే చంపిన కేసులో వారిపై కేసు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకున్నారు. మండల ప్రజలు, పోలీసు సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మీడియా ప్రతినిధులు ఆయన సేవలను కొనియాడు తుండటం కొసమెరుపు.

# మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇచ్చిన ఎంసీసీలు

**సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి**
**పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎవరు పట్టించుకోలేదు**
**ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని వేడుకోలు**
**ఎంసీసీల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవేందర్**

**ములుగు, జూన్ 17, ప్రభాతవార్త :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంసీసీల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవేందర్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్కను ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. చాలీ చాలని వేతనాలతో (రూ. 5200 లు ) తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) పథకం ఎంపీడీఓ కార్యాలయాల్లో ఎంసీసీలుగా రాష్ట్ర వ్యాప్తంగా 2010 వ సంవత్సరంలో 540 మందిని ప్రభుత్వం నియమించింది. గత పన్నెళ్ల నుండి ఫుల్ టైం వర్కర్‌లుగా పని చేస్తున్నప్పటికీ వేతం మాత్రం అతి తక్కువగా చెల్లిస్తున్నారని అన్నారు. 2010 లో నియామకమైన ఎంసీసీల జీతాలు ఇంత కాలం నేరుగా వారి అకౌంట్లలోనే వేసేవారు. వేతనాలు పెంచాలని గత ప్రభుత్వ హయాంలో



ఎన్నో సార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టి మంత్రులను కలిసి విన్నవించుకున్నామని అయినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఇక మీదట జీతాలు సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల్లో వేయాలని డిసెంబర్ 28న 2022 వ సంవత్సరంలో జీవో విడుదల చేశారు. కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని, ఉద్యోగం పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని మంత్రి సీతక్కకు ఇచ్చిన వినతి పత్రం లో కారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ మండల ఎంసీసీలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపేటలో బక్రీద్ పండుగ వేడుకలు

*వెంకటాపూర్, జూన్ 17, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన మజీదులో గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మదీనా మజీదు వ్యవస్థాపక అధ్యక్షులు ఎండీ. సర్వర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఎమ్డీ. సాదిక్, ఉపాధ్యక్షులు ఎస్కే నాజర్, సయ్యద్ ఖాసీం, కార్యదర్శి పఠాన్ హుస్సేన్ ఖాన్ , మత గురువు నూరిస్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పండుగ

*చండూరు,17జూన్,ప్రభాతవార్త:*



బక్రీద్ పండుగ సందర్భంగా చండూరు పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మత గురువు ముజాహిద్ మాట్లాడుతూ విశ్వాసానికి,కరుణ,ఐక్యతకు ప్రతీక బక్రీద్ పండుగ అని ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ త్యాగనిరతికి,ధర్మ నిబద్ధతకు ప్రతీక అని అన్నారు. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనంతోత్సాహాలతో బక్రీద్ పండుగ జరుపుకున్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కమ్రు,కరెంట్ షరీఫ్,ఎజాజ్, జావేద్,నింజన్, అలీ,సాదక్, యూనస్, సజ్జుపాషా,ఖలీల్,ముజ్జు, జిన్నా,లతీఫ్,బూతరాజు వేణు పాల్గొన్నారు.

# పద్మావతి చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి సీతక్క

*ములుగు, జూన్ 17, ప్రభాతవార్త :*



గోవిందారావుపేట మండల కేంద్రానికి చెందిన కాకినాడ ప్రసాద్ తల్లి కొత్తపల్లి పద్మావతి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరై ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. మృతురాలు కటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె వెంట స్థానిక కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వెంకటాపూర్ ఎస్.ఐగా జక్కుల సతీష్

*వెంకటాపూర్, జూన్ 17, ప్రభాతవార్త :*



వెంకటాపూర్ మండల నూతన ఎస్.ఐగా జక్కుల సతీష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై చల్లా రాజు బదిలీపై ములుగు జిల్లా కేంద్రానికి వెళ్లారు. కాగా కొడిశాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న జంగిలి సతీష్ ను వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయగా ఆయన పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల విషయంలో బాధ్యతగా వ్యవహరిస్తానని ఆయన తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలో గుడుంబా, గుట్కా, అమ్మకాలు నిషేధించాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సతీష్ కోరారు.

## విద్యుత్ వినియోగదారులు ఆన్‌లైన్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

పాలకుర్తి, జూన్ 17 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రంలో ఫోర్‌మెన్ వీర్యానాయక్, లైన్‌మెన్ రమేష్ తో కలిసి బిల్లు కలెక్షన్లను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు రశీదులు రాసిస్తూ మాన్యువల్ బిల్లులు వసూలు చేసే పద్ధతికి స్వస్తి పలికామని, ప్రస్తుతం ఆన్‌లైన్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సమస్యలు ఫోన్ ద్వారా ఆన్‌లైన్ పేమెంట్ చేయవచ్చునన్నారు. ఐతే ప్రస్తుతం నూతనంగా విద్యుత్ లైన్‌మెన్‌లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేకంగా ఐడీలు అందించి ప్రింట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మాన్యువల్ వచ్చే రశీదులతో తప్పులు జరిగే అవకాశం ఉంటుందని, ప్రస్తుతం మొబైల్ పేమెంట్ విధానంతో ఎలాంటి తప్పులకు అవకాశం ఉండదని, వినియోగదారుల నుంచి ఎప్పుడైనా ఎక్కడైనా ఆన్‌లైన్ పేమెంట్‌తో బిల్లులు వసూలు చేయవచ్చునన్నారు. ఆరోసీ లక్ష్మణ్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 17 (ప్రభాతవార్త) :



బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో కాకతీయ కళాతోరణాన్ని తెలంగాణ రాజముద్ర నుంచి తొలగించడాన్ని నిరసిస్తూ జూన్ 1వ తేదీన చేసిన కార్యక్రమానికి గాను పోలీసులు అక్రమంగా కేసు నమోదుచేసి అరెస్టు చేసి సొంత పూచికత్తులపై విడుదల చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా బీఆర్ఎస్‌వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదని, ప్రజాస్వామ్య యుతంగా చేసిన నిరసనకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని, ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని, కాకతీయ కళాతోరణంపైన మాట్లాడే స్వేచ్ఛ ఇక్కడి ప్రజలకు లేదా అని ప్రశ్నించారు. కాకతీయ కళాతోరణం జోలికి వస్తే ఊరుకునేది లేదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రెండులక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగులకు ప్రశంసపత్రాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలుగా ప్రచారం చేసుకుంటున్నారని, ఇంటర్వ్యూల్లో సైతం సీఎం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతకు నోటిఫికేషన్ వచ్చే వరకు బీఆర్ఎస్‌వి విద్యార్థి విభాగం పోరాటం చేస్తుందన్నారు. విద్యార్థి నాయకులు బీఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి సంగని సూర్యకిరణ్, రూరల్ జిల్లా కోఆర్డినేటర్ పిల్లల నాగరాజ్, బీఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామిలను అరెస్టుచేయగా వారు సొంత పూచికత్తుపై విడుదలయ్యారు. విద్యార్థి నాయకులకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్‌పార్టీ లీగల్‌సెల్ అధ్యక్షుడు వినోద్, ఉపాధ్యక్షులు కిరణ్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రవైద్యచికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డు నందు గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఈ నెల 20వ తేదీన మెడివిజన్ కంటి ఆసుపత్రి హైద్రాబాద్ వారిచే ఉచిత నేత్రవైద్యచికిత్స శిబిరం నిర్వహించబడుతుందని ఆ సంఘ అధ్యక్షుడు జీ.భూషణరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు తమ వద్ద గల ఈహెచ్ఎస్(హెల్త్‌కార్డు కలిగిన వారు) కార్డులను తీసుకుని శిబిరంకు రావాలని పరీక్షల అనంతరం చికిత్సకు అర్హులైన వారిని ఆ రోజు సాయంత్రం హైద్రాబాద్ ఆసుపత్రి వారే ఉచితంగా తీసుకుని వెళ్ళి తీసుకువస్తారని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో జీ.వెంకన్న, ఎస్.హనుమంతరావు, ఎం.ఏ.ఖాదర్ ఉన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

పాలకుర్తి, జూన్ 17 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రంతోని ముస్లిం సోదరులు ఈద్గాలో బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు కూడా ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు సర్వర్, కార్యదర్శి ఇమామ్, కోశాధికారి బాబ్‌ఖాన్, పాలకుర్తి మండల అధ్యక్షుడు ఎండి.వహీద్, కార్యదర్శి జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, ఎండి.సలీం, గౌరవ అధ్యక్షులు అబ్బాస్ అలీ, మాజీ కోఆప్షన్ సర్వర్‌ఖాన్, రాజ్‌మహ్మద్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బక్రీద్ వేడుకలు

పాలకుర్తి, జూన్ 17 (ప్రభాతవార్త) :



బక్రీద్ పండుగ సందర్భంగా పాలకుర్తి మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ మండల నాయకులు మహ్మద్‌యాకూబ్ తేనీటి విందు ఇచ్చారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి పాల్గొని మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏ విజయేందర్‌రెడ్డి, కొడకల్ల మండలపార్టీ అధ్యక్షులు సురేష్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, మాజీ వార్డుసభ్యుడు కమ్మగాని రమేష్, పట్టణ కార్యదర్శి పన్నీరు వెంకన్న, కమ్మగాని శోభన్‌బాబు, సలేంద్ర సందీప్, సుధాకర్ పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 17 (ప్రభాతవార్త) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం బంజార హిల్స్ రోడ్‌నెంబర్ 14 కెబిఆర్ పార్కు కు ఎదురుగా హైదరాబాద్ నందు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సీయస్ఎటి) 2024-25 విద్యాసంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు 33జిల్లాలకు చెందిన నిరుద్యోగులైన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే సోమవారం నుంచి జూలై 10వరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జూలై 27 రోజున ఎంపిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్ష పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించి ఎస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్‌లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ గౌరవ సంచాలకులు డాక్టర్ కె.జగన్‌మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :

బక్రీద్ పండుగను మండల వ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలు, మసీదులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రవక్త ఇబ్రహీం త్యాగాలను మననం చేసుకున్నారు. ముస్లిం మత పెద్దలు సందేశం ఇవ్వగా చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేదలకు అన్న, వస్త్ర దానాలు చేశారు. సర్వ మానవ సమానత్వానికి ఈ పండుగ ప్రతీకగా మతపెద్దలు వివరించారు.

## స్నేహితురాలికి బాల్యమిత్రుల ఆపన్నహస్తం

లింగాలఘణపురం, జూన్ 17 (ప్రభాతవార్త) :



లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామంలో జడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదువుకుంటున్న 2004-05బ్యాచ్‌లో రిజ్వాన్ అనే స్నేహితురాలికి క్యాన్సర్ రావడంతో పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తమ స్నేహితురాలికి ఎలాగైనా సహాయం చేయాలని అనుకుని అందరూ కలిసి రూ.34వేలు ఆర్థికసాయం అందచేశారు. తోటి స్నేహితురాలు ఆపదసమయంలో ఆర్థికసాయం అందించడంపట్ల స్థానికులు అభినందనలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో బాల్య సతీష్ చిటుకుల అశోక్, పిల్లి భరత్, పెండ్లి అశోక్, గైని సంపత్, బొట్ల శారద, బండ శ్రీను, గండి ప్రవీణ్, చిలుక నరేష్, బేతి భాస్కర్‌తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

రఘునాథపల్లి, జూన్ 17 (ప్రభాతవార్త) :



బక్రీద్ పర్వదినాన్ని రఘునాథపల్లి మండలకేంద్రంతోపాటు మండలంలోని ఖిలాషాపురం, ఫతేషాపురం, కంచనపల్లి ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలను జరుపుకున్నారు. ఈద్ ఆల్ ఆదా ను పురస్కరించుకుని చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. దీంతో ఈద్గాల వద్ద సందడి వాతావరణంతోపాటు ఆధ్యాత్మికత వాతావరణం నెలకొంది. ఈ ప్రార్థనలో మత గురువు రిజ్వాన్ అహ్మద్ బక్రీద్ పండుగ యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను గురించి బోధనలు చేశారు. బక్రీద్ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రజలందరు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఎదురుపడిన ప్రతీ ఒక్కరిని ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జడ్పీటీసీ బొల్లం అజయ్, మాజీ జడ్పీటీసీలు లింగాలజగదీష్‌చందర్‌రెడ్డి, మారజోడు రాంబాబు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మదీనా మజీద్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.బషీరుద్దీన్, మహ్మద్ రఫీ, మహ్మద్ బాసు, నవాబు, మహ్మద్ దస్తగిరి, అబ్బాస్, నబి, సాదిక్, అజ్మత్, ఉస్మాన్, షబ్బీర్, సర్వర్‌మియా, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

చిట్యాల, జూన్ 17 (ప్రభాతవార్త) :



చిట్యాల మండలంలోని చిన్నా పెండ్యాల గ్రామానికి చెందిన ఆమంచ లింగయ్య అనారోగ్యంతో ఆదివారం మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న పద్మశాలి సంఘం లింగయ్య కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం రూ.20వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈకార్యక్రమంలో గజ్జల దామోదర్, పేరాల నాగభూషణం, ఆమంచి జ్ఞానేశ్వర్, లక్ష్మయ్య, పేరాల కుమారస్వామి, సామల రాములు తదితరులు పాల్గొన్నారు.

# అందరికి అందుబాటులో స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆర్జిత సేవలు







**వంద రోజుల్లోనే 45 లక్షల మంది భక్తుల దర్శనం**

**దివ్యాంగుల కోసం ఉచిత ఎలక్ట్రిక్ వాహనాలు**

**భక్తుల సహకారంతో మరింత అభివృద్ధికి శ్రీకారం**

**ఆలయ ధర్మకర్త మానేపల్లి రామరావు**

**భువనగిరి ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరిలో కొలువై ఉన్న శ్రీ స్వర్ణగిరిశుడికి ఆర్జిత సేవలు ఇకపై పూర్తిస్థాయిలో భక్తులకు అందుబాటులో ఉండనున్నట్లు ఆలయ ధర్మకర్త మానెపల్లి రామారావు అన్నారు. షోడశ కళామూర్తికి చేసే షోడశోపచార సేవలలో భాగంగా ఉదయం 5 గంటలకు ఆరంభం అయే సుప్రభాత సేవ మొదలుకొని ఏకాంత సేవ వరకు మొత్తం 16 ఆర్జిత సేవలను భక్తులు పొందవచ్చునన్నారు. ఆలయ వెబ్‌సైట్‌లో బుక్ చేసుకుని స్వామివారికి సేవ చేసుకోవడం ద్వారా ఆయన అనుగ్రహానికి పాత్రులు కావచ్చున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, ఎక్కడెక్కడ నుంచో విచ్చేసిన భక్తులు ఏమాత్రం నిరాశ పడకుండా స్వామివారి దర్శనం చేసుకోవచ్చునన్నారు. మధ్యాహ్నం 1:30 నుంచి 2:30 వరకు మాత్రమే విరామం ఉంటుందని, శని, ఆది వారాలల్లో అయితే ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిరంతరాయంగా స్వామివారిని దర్శించుకోవచ్చునన్నారు. భక్తుల కోసం స్వామివారికి అత్యంత ప్రీతి పాత్రమైన గోశాలను కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.

**నిత్యాన్నదాన:**

సుధీర ప్రాంతాల నుంచి విచ్చేసే భకుత్ల కోసం అన్న ప్రసాద వితరణ కూడా అదుబాటులో ఉందని, మొదట్లో రెండు వెల మందికి మాత్రమే పరిమితం అయిన ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఇప్పుడు రోజు 8వేల మంది భక్తులు సంతృప్తిగా ప్రసాదం స్వీకరిస్తున్నారు. అన్ని రకాల సేవలను ఆలయ వెబ్ సైట్ ద్వారా బుక్ చేసుకోవచ్చునని, అన్న ప్రసాదం, విద్యా వైద్య సేవల కోసం స్వామి వారికి హుండి ద్వారా కూడా విరాళాలు చెల్లించ వచ్చునని, విరాళాలు అన్నిటికి సెక్షన్ 80 ద్వారా ఆదాయ పన్ను మినహాయింపు కూడా ఉందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మానేపల్లి మురళికృష్ణ, గోపికృష్ణలు అన్నారు. శ్రీ స్వర్ణ గిరిశుడి దర్శనం భక్తులకు ప్రారంభమైన వందరోజులు పూర్తి అయ్యిందని, ఈ వ ం ద ర ో జు ల ప్రయాణంలో దేశం నలుమూలల నుంచే గాక ఎన్నారైల వరకు సుమారు 46 లోలపై చిలుకు భక్తులు స్వర్ణగిరిశుడుని దర్శించుకున్నారని వారు ఆనందం వ్యక్తం చేశారు. వృద్ధులకు, వయో వృద్ధులకు(దివ్యాంగులకు) వీల్ చైర్ ద్వారా స్వామి వారి దర్శనార్ధం ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. సామాన్య భక్తుల నుంచి వివిఐపిల వరకు స్వామి వారి దర్శనం చేసుకుని, ఆలయ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. సేవల బుకింగ్ కోసం భక్తులు క్యూలైన్‌లలో వేచి ఉండాల్సినవసరం లేకుండా ఆలయ వెబ్ సైట్ ద్వారా బుక్ చేసుకోవచ్చునని, పూర్తి వివరాల కోసం వెబ్ సైట్‌ను చూడవచ్చునన్నారు..

# ఆగని బస్సులు..ప్రయాణీకుల ఇబ్బందులు..!






**మొదటి పేజీ తరువాయి**

కేవలం 5 కార్పొరేషన్ బస్సులతో పాటు 15 ఎయిర్ బస్సులను ఆర్‌టిసి అధికారులు నడుపుతున్నారు. ప్రయాణీకులకు అనుగుణంగా సరిపడ బస్సులు లేక నానా తంటాలు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు హామీ ఇవ్వడమే తప్ప ఆచరణలో మాత్రం శ్రద్ధ చూపడం లేదు.రాష్ట్ర రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సొంత మండలమైన నార్కట్‌పల్లి బస్‌డిపో పై యుద్ధప్రతిపాదికన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ఈ ప్రాంతంలో ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు దేవాలయం, కామినేని మెడికల్ కళాశాల, 500 పడకల ఆస్పత్రి, భారీ పరిశ్రమలు ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసినటువంటి బస్సుడిపోను ఎత్తివేయడం సరైంది కాదని వ్యాపరస్తులు వాపోతున్నారు.

గత పాలకులు ఎత్తేశారు..నేటి పాలకులు తెస్తామన్నారు

టిఎస్ఆర్‌టిసి నార్కట్‌పల్లి బస్‌డిపోను నష్టాల సాకు చెబుతూ గత ప్రభుత్వం ఎత్తేసింది.దీంతో అప్పటినుండి బస్సులు సరిపడ లేక ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు.గత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానికులు వ్యాపరస్థులు ఒత్తిడి తీసుకువచ్చారు.స్థానికుల ఒత్తిడి మేరకు గత ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్ళి నైజాం కాలంనాటి నార్కట్‌పల్లి డిపోను ఎత్తివేయకుండా శాటిలైట్ డిపోగా మారుస్తామని హామీ కూడా ఇచ్చారు.అయినప్పటికీ కార్యరూపం దాల్చలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు మాసాలలో నార్కట్‌పల్లి బస్‌డిపోను పూర్తి స్థాయిలో పునరుద్ధరిస్తామని అప్పటి భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేటి రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే వేముల వీరేశం కూడా హామీ ఇచ్చారు.ఇటీవలి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి స్థానిక ఎమ్మెల్యు వేముల వీరేశం ఆధ్వర్యంలో అధికార పార్టీకి చెందిన నేతలు కలిసి విన్నవించుకోగా 20 బస్సులను త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, కానీ ఆ హామీ ఎంతవరకు నెరవేరుతుందో వేచి చూడాలి మరి.

**చెర్వుగట్టు భక్తులకు ఇక్కట్లు...**

తెలంగాణ ప్రాంతంలో ప్రసిద్ధ శైవ క్షేత్రమయిన చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు సరైన రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఆర్‌టిసి అధికారులు దేవస్థానానికి మొక్కుబడిగా బస్సులను నడిపిస్తూ చేతులు దులుపుకుంటున్నారు.ముఖ్యంగా అమావాస్య, పౌర్ణమి మరియు ఇతర పర్వదినాలలో భక్తులు ఇక్కడికి పోటెత్తుతారు.బస్సులు లేక భక్తులు ప్రైవేటు



వాహనాలను ఆశ్రయిస్తున్నారు.ఇదే అదునుగా భావించిన ప్రైవేటు వాహన ఆపరేటర్లు అధిక చార్జీలను వసూలు చేస్తున్నారు.ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సులు పెట్టడం వల్ల కూడా మహిళా భక్తుల సంఖ్య భారీగా పెరిగిపోవడంతో ఒక దశలో బస్సులను ఆపే పరిస్థితి కూడా లేదు.

**బస్టాండ్‌లో వసతులు కరువు...**

నార్కట్‌పల్లి ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రయాణీకులకు సరైన వసతి సదుపాయాలు కల్పించడంలేదు.ముఖ్యంగా బస్టాండ్‌లో మరుగుదొడ్లు, మంచి నీరు, క్యాంటీన్ వంటి సౌకర్యాలు లేక ప్రయాణీకులు, ఇతర డిపోలకు చెందిన బస్సులు కూడా బస్టాండ్ వైపు మొగ్గు చూపడం లేదు.ఫలితంగా బస్టాండ్‌లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన టీస్టాల్‌లో టీకి రూ.7 తీసుకోవాల్సింది రూ.10 చొప్పున ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.గతంలో బస్టాండ్‌లో ఆర్‌టిసి క్యాంటీన్ ఉన్నప్పుడు బస్సులతో బస్టాండ్ కిక్కిరిసి పోయేది.డిపోను ఎత్తివేసిన నాటినుండి క్యాంటీన్‌ను కూడా నష్టాల సాకుతో మూసివేశారు.దీంతో ఇతర డిపోలకు చెందిన ఆర్‌టిసి బస్సులు నార్కట్‌పల్లి బస్టాండ్‌లో ఆగకుండా బైపాస్ నుండి వెళుతున్నాయి.ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.సరైన వసతులు కల్పించి ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండా చేయాలని స్థానికులు, ప్రయాణీకులు కోరుతున్నారు.

**మంత్రి మౌనం విడనాడాలి-పుల్లెంల వెంకట్ గౌడ్**

**బిఆర్ఎస్ మండల యువజన నాయకుడు**



నార్కట్‌పల్లి బస్‌స్టేషన్లో సరైన వసతులు కరువయ్యాయి, ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు.క్యాంటీన్ వంటి సౌకర్యాలను చేయలేదు.ముఖ్యంగా నైజాం కాలంలో ఏర్పాటు చేసిన బస్‌డిపోలో బస్సులు లేక ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు.గ్రామీణ ప్రాంతాల విద్యార్ధులు పై చదువులకు దూరప్రాంతాలకు వెళ్ళాలంటే బస్సులు లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు.ముఖ్యంగా చెర్వుగట్టు దేవస్థానానికి వచ్చే భక్తులకు అమావాస్యనాడు రవాణా సౌకర్యం కల్పించడం లేదు.బస్సుల సౌకర్యం లేక గంటల తరబడి బస్టాండ్‌లోనే కాలం గడపాల్సిన పరిస్థితి నెలకొన్నది.బస్సు సౌకర్య విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళదామంటే డిపోలో ఏ ఒక్కరు కూడా అందుబాటులో ఉండడంలేదు.రాష్ట్ర రోడుడ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సొంత మండలమైన నార్కట్‌పల్లిలో బస్‌డిపోను పునరుద్ధఇరంచే విధంగా చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో మాజి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళణ చేపడతామని పేర్కొన్నారు.

## బక్రీద్ ప్రార్థనల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల





**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**
యాదగిరిగుట్ట పట్టణంలోని ఈద్గా వద్ద బక్రీద్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలను కలిసి ఆలయ్ బలయ్ తీసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ బక్రీద్ పండుగలో ఆనందం శాంతి శ్రేయస్సు ను ఉండాలని కోరుకున్నారు. అలాగే ప్రజల జీవితంలో ఎదురవుతున్న సమస్యలను తొలిగిపోవాలని కోరుకున్నారు.

## నేటి నుంచి అయ్యప్ప స్వామి 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు



**చౌటుప్పల్, జూన్ 17 ప్రభాతవార్త**
చౌటుప్పల్ పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ సత్యదేవ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ 9వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబైంది. ఈ నెల 18 నుంచి 19వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 18న ఉదయం సుప్రభాసేవ, గోపూజ, ధ్వజారోహణము, స్వస్తి పుణ్యాహావాచన కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 19న ఉదయం సుప్రభాత సేవ, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, సింహ ద్వారం(ఆర్చీ) నిర్మాణ పనులకు శంఖుస్థాపన, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి కల్యాణం, అన్నదానం తదితర కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు తెలిపారు. అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు తరలి వచ్చి విజయవంతం చేయాలని వారు కోఆరరు.

## నిధులు మంజూరై టెండర్లు పూర్తయినా ప్రారంభం కాని రహదారి నిర్మాణం పనులు

**బురదమయంగా పులగంబండ రోడ్డు**

**నేరేడుచర్ల జూన్ 17 ప్రభాతవార్త :** నేరేడుచర్ల మండలంలోని పలు గ్రామాల రహదారులు అద్వాన్న స్థితికి చేరి చిన్న వర్షానికే బురదమయం కావడంతో ప్రయాణికులు ఇక్కట్లకు గురవుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పలు రహదారులు గుంతలు పడి వాటిలో నీరు నిండి బురదమయంగా తయారయ్యాయి. మండలంలోని పులగంబండతండాకు వెళ్లురహదారి పరిస్థితి అధ్వాన్న స్థితిలో ఉండగా, గత ప్రభుత్వంలో నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదు. ఈ రహదారి గుండా ప్రయాణించే పులగంబండతండా, రామకృష్ణతండా, ముసొద్దుతండకు రోడ్డులేక ఎన్నో సంవత్సరాలుగా గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్డులేక అవస్థలు పడుతుండగా గత ప్రభుత్వం రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. మిర్యాలగూడ- కోదాడ ప్రదాన రహదారిలో రామగిరి నుండి ముసొడ్డితండా వరకు 3.20 కిలో.మీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టడానికి రూ.1.95 కోట్లు నిధులు మంజూరు కాగా టెండర్లు కూడా పూర్తి చేయడంతో అప్పటి ప్రజా ప్రతినిధులు పనులకు శంకుస్థాపనచేశారు. ఆ సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు ప్రారంభించడానికి గుత్తేదారులు ముందుకు రాలేదు. తిరిగి నూతన



ప్రభుత్వం ఏర్పడినా స్థానిక ప్రజా ప్రతినిధులు తిరిగి పనులకు శంకుస్థాపన చేశారు. ఇప్పుడైనా రోడ్డు పూర్తవుతుందని ఆశపడ్డ ఆ గిరిజన ప్రజలకు నిరాశే మిగిలింది. శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్నప్పటికీ పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. దీంతో చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీళ్లు నిలిచి కుంటలుగా తయారై నడవలేని స్థితికి చేరుకుంది. బురద గుంతల వలన రాత్రి సమయంలో వాహనదారులు ఈ రహదారి గుండా వెళ్లే సమయంలో నరకయాతన పడుతున్నారు. మరికొంత మంది కిందపడి పోయి దెబ్బలు కూడా తగిలించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## జర్నలిస్ట్ ఎలక సైదులు మృతి

**– సంతాపం తెలిపిన మంత్రి ఉత్తమ్**

**– నివాళులర్పించిన పార్టీ నాయకులు, జర్నలిస్టులు**

***హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 17 ప్రభాతవార్త***
హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన జర్నలిస్ట్ ఎలక సైదులు సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఎలక సైదులు వివిధ పత్రికల్లో, ఛానల్స్‌లో జర్నలిస్ట్‌గాపని చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో వివిద ప్రజా సమస్యలను వెలికి తీసి అవినీతి అక్రమాలపై వార్త కథనాలు వ్రాసి వాటి సమస్యలను పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారు. సైదులు మృతిపట్ల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు, పట్టణ ప్రముఖులు సైదులు మృతికి సంతాపం తెలుపుతూ ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాగా సోమవారం సాయంత్రం పట్టణంలో సైదులు అంత్యక్రియలను నిర్వహించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జున్, ఎరగాని నాగన్నగౌడ్, సాముల శివారెడ్డి, వల్లపుదాసు కృష్ణ, గల్లా వెంకటేశ్వర్లు, యరగాని శ్రీనివాస్, గురవయ్య,



సైదామేస్త్రీ, యోహాన్, బెల్లంకొండ గురవయ్య, గొట్టె రామయ్య, బాబురావు, సిపిఐ నాయకులు గన్నా చంద్రశేఖర్, యల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, రామా ంజి, ఎల్లావుల రమేష్, జక్కుల రమేష్, జర్నలిస్టులు, వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.

## చేనేత వస్త్ర నిల్వలను కొనుగోలు చేయాలి

***చౌటుప్పల్, జూన్ 17 ప్రభాతవార్త***
చేనేత సహకార సంఘాల్లో పేరుకపోయిన చేనేత వస్త్రాలను తక్షనమే ప్రభుత్వం కొనుగోలు చేసి చేనేతలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం చేనేత సహకార సంఘం ప్రతినిధులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే చేనేతలకు రూ.350 కోట్ల రుణమాఫీ జరిగిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేనేతలకు చేసిందేమి లేదన్నారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా వారికి మనోధైర్యం కల్పించేలా ప్రత్యేక ప్యాకేజి కల్పించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు



భారత వాసుదేవ్, గడ్డం జయశంకర్, తడక కిరణ్ తదితరులున్నారు.

## కృష్ణ నీటి వాటాలు తేల్చాలి : జూలకంటి

**పెన్‌పహాడ్,17జూన్,ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌నుండి తెలంగాణ రాష్ట్రం విడిపోయి పదేళ్లు దాటినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కృష్ణానది వాటాలు తేల్చడంలేదని,న్యాయంగా తెలంగాణకు రావాల్సిన నీటిని అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ,మాజి ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుపై నీట్ అవకతవకలపై నీలినీడలుకమ్మాయని ఆవేధన వ్యక్తం చేశారు. దీనిపై ప్రధాన్ని మోడి నోరు విప్పాలన్నారు.గత పది సంవత్సరాలుగా శ్రామికుల సమస్యలకు అనుకూలంగాలేకుండా , రైతులకు వ్యతిరేకంగా వ్యవహించిన తీరును మార్చుకోవాలని సూచించారు.గత రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న పలు ఆరోపణలపై ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమీషన్‌ను కెసిఆర్ వక్రీకరించడం న్యాయ వ్యవస్థను, ప్రజా స్వామ్యాన్ని అగౌరవపరచడమేనని విమర్శించారు.రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని, రుణమాఫీ ఏకకాలంలో చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఈ నెల 19,20 తేదీల్లో పార్టీ రాజకీయ అవగాహన



శిక్షణ తరగతుల నిర్వహణకు కావల్సిన స్థలాన్ని పరిశీలించారు.ఈ శిక్షణ తరగతులకు గ్రామ,జిల్లా,రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని, పార్టీ సభ్యులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి , జిల్లా కమిటి సభ్యులు దనియాకుల శ్రీకాంత్‌వర్మ,వీరబోయిన రవి,వేల్పుల వెంకన్న, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ,మండల కమిటి సభ్యులు మడ్డి అంజిబాబు,గుంజ వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి,నెమ్మాది అడివయ్య, రమేష్, పీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన రుక్మిణి సత్యభామ వేడుకలు

*మిర్యాలగూడ, జూన్ 17 ప్రభాతవార్త*





మిర్యాలగూడ పట్టణం గీతామందిర్‌లోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి అలయంలో ద్వితీయ బ్రహ్మోత్సవ వేడుకలు సోమవారంతో ముగిశాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీమాన్ చక్రవర్తుల సుధాన్వాచార్యస్వామివారి పర్యవేక్షణలో యాగశాలలో ఐదవ రోజున సుదర్శన నరసింహ హోమం, మహో పూర్ణాహుతి, చక్రస్నానంతదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. దీంతో పాటు శ్రీ పుష్పయాగం, ద్వాదశరాధన, సప్తావరన కార్యక్రమాలతో ఈ బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలయ అధ్యక్షులు డాక్టర్ బండారు కుశలయ్య, కౌన్సిలర్ చీదెళ్ల సత్యవేణిశ్రీనివాస్, వసుమతి, ఎఎంసి మాజీ డైరెక్టర్ గందె రాము తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ఉద్యోగుల అధ్వర్యంలో తీర్మాన్ మల్లన్నకు ఘన సన్మానం

*మిర్యాలగూడ, జూన్ 17 ప్రభాతవార్త*



ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీర్మాన్ మల్లన్ననుసోమవారం తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఉద్యోగులు సిపిఎస్ రద్దు కోసం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రశాఖ నిర్ణయం మేరకుఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లా బాధ్యులందరూ మల్లన్న గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. రెండులక్షల యాభైవేల ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాల అకాంక్ష పాత పెన్షన్ పునరుద్దరణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శిరందాసు రామదాసు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఫంకజ్‌రెడ్డి, జిల్లా నాయకులు నరేందర్, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ

*మిర్యాలగూడ, జూన్ 17 ప్రభాతవార్త*





మిర్యాలగూడ పట్టణంలోని ముస్లీంలు ఘనంగా బక్రీద్ పండుగను నిర్వహించారు. ఈ సందర్బంగా పార్టీలకతీతంగా కాంగ్రెస్, బిఅర్ఎస్‌నాయకులు ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి, నల్లగొండ జిల్లా రైతుబంధుసమితి మాజీ అధ్యక్షులుచింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జడ్‌పిటిసి లలితహాతీరాంనాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు జాని, ఇలియాస్, సలీం, రహీమ్, రామకృష్ణ, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, గుడిపాటి సైదులుబాబు, చల్లా అంజిరెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై విస్తృత పోరాటాలు

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేరికలు
### గుమ్మడి నర్సయ్య, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే

*నేరేడుచర్ల జూన్ 17 ప్రభాతవార్త*

ప్రజా సమస్యలపై నిరంతరం విస్తృత పోరాటాలు నిర్వహిస్తామని ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జి.వెంకటేశ్వరరావులు అన్నారు. సోమవారం నేరేడుచర్ల పట్టణంలోని ఉత్తమ్ పద్మావతినగర్‌లో మాస్ లైన్ పార్టీ సరవ్యసభ్య సమావేశంలో పలువురు పార్టీలో చేరిన సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ, కార్పోరేట్ విధానాలను అమలు చేస్తూ నిరుపేదలకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. ప్రజలు సమ సమాజం, కుల మతాలు లేని సమాజం కావాలంటే విప్లవ పోరాటాలే శరణ్యమన్నారు. విప్లవ పోరాటాలలో, ప్రజా పోరాటాలలో దేశ, రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా మాస్ లైన్ పార్టీ ముందంజలో ఉందన్నారు. ప్రజా సమస్యలే ఎజెండా ఉద్యమాలు చేపడతామని అన్నారు. మాస్‌లైన్ పార్టీ పోరాట స్పూర్తికి ఆకర్షితులై సిపిఐ పార్టీకి చెందిన అంబటి భిక్షం, వివిధ పార్టీలకు చెందిన వనపట్ల కొమరయ్య అలియాస్ శంకర్, ఒగ్గు లక్ష్మి, రెడ్డిపల్లి వినయ్, అంకం జ్యోతి, కోదాటి బుచ్చమ్మతోపాటు 10 కుటుంబాలు మాస్‌లైన్ పార్టీలో చేరగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.వెంకటేశ్వరరావులు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్,హుజూర్‌నగర్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య, పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాసా కరుణాకర్, పిఓడబ్ల్యు నాయకులు లక్ష్మి, శ్యామల,సత్యమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా సాయి సత్యవ్రత పూజలు

*మిర్యాలగూడ, జూన్ 17 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణ శివారులోని రైల్వేకాలనీ వద్ద శ్రీసాయిదత్త అశ్రమంలో సోమవారం శ్రీసాయిసత్య సామూహిక వ్రత పూజలునిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అలయ కమిటిఅధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అలయ అధ్యక్ష, కార్యదర్శులు గుండా శ్రీనివాస్,నరేందర్, ప్రతాప్, మట్టయ్య, సోమన్న, జానకిరాముడు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

### వినియోగదారులు సహకరించాలి

*మిర్యాలగూడ, జూన్ 17 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పట్టణ ఏఏఈలు కె.వెంకట్‌రెడ్డి,ఎస్.వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18న ఉదయం 7గంటల నుండి 10 గంటల వరకు మిర్యాలగూడ సబ్‌స్టేషన్ నుండి వచ్చే 11కెవి హౌసింగ్‌బోర్డు ఫీడర్‌లో ట్రీకటింగ్ మరమ్మతులు ఉన్నందున ఈ ఫీడర్ పరిధిలో ఉన్న వినోభానగర్, ముత్తిరెడ్డి,సుందర్‌నగర్, రెడ్డికాలనీ,విద్యానగర్, పెద్దబజార్‌కు విద్యుత్ సరఫరా నిలిపవేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో పాటు 11 కెవి సీతారాంపురం, శాంతినగర్, సంతోష్‌నగర్,కృష్ణకాలనీ వారికి కూడా విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు తెలిపారు. గృహ, వాణిజ్య వినియోగదారులు, ప్రజలు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని కోరారు.

## చిట్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సస్పెండ్

*మిర్యాలగూడ, జూన్ 17 ప్రభాతవార్త*

అడవిదేవులపల్లి మండలం చిట్యాల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు జి.సతీష్‌ను సస్పెండ్ చేస్తూ సోమవారంజిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఉత్తర్వులు జారీ చేసినట్లు మిర్యాలగూడ ఎంఇఓ బాలాజీనాయక్ తెలిపారు. చిట్యాల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న సతీష్ మధ్యాహ్న భోజన రికార్డుల నిర్వహణలో అవకతవకలతో పాటు రాగి జావా ఏర్పాట చేయడంలో నిర్లక్ష్యం వహించినట్లు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో ఉన్నతాధికారులు చేపట్టిన విచారణలో నిర్ధారణ జరగడంతో అయనను సస్పెండ్‌చేస్తూ డిఈఓ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి జూన్ 17 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభా చ్యాలు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

## శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

ప్రభాతవార్త, సూర్యాపేట:



జిల్లాలో సోమవారం బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లింలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకుని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ ఆనందోత్సహాలతో వేడుకలను జరుపుకున్నారు. బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. బక్రీద్ పండుగ ప్రాధాన్యతను మత పెద్దలు తెలియజేశారు. కోదాడ,



హుజూర్నగర్, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలో బక్రీద్ పర్వదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. సూర్యాపేటలో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పలువురు నాయకులు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్న ముస్లింల వద్దకు వెళ్లి బక్రీదు శుభాకాంక్షలు తెలిపారు. దైవభక్తికి, త్యాగనిరతికి నిదర్శనం బక్రీద్ అన్నారు. హజ్రత్ ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటున్నారన్నారు. ఐక్యత, విశ్వాసం, కరుణ, భక్తి భావానికి సంకేతం బక్రీద్ పర్వదినం అన్నారు. స్వార్థం, అసూయ, రాగద్వేషాలు లేని త్యాగనిరతిని వ్యాపింప చేయడమే బక్రీద్ పండుగ ఉద్దేశం అన్నారు. జిల్లావ్యాప్తంగా పలువురు ప్రముకులు ముస్లిములకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# సూర్యాపేట వార్త

# గ్రామస్తులు రాస్తారోకో



మోతె,17జూన్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ఉపేందర్ ఆదివారం రాత్రి ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టిన ఘటనలో మృతి చెందాడు. మృతికి కారణమైన దోషులను పట్టుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మృతుని బంధువులు ,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్ వద్ద సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై గంటకు పైగా రాస్తారోకో నిర్వహించారు. వాహనదారులు రాస్తారోకో చేస్తున్నవారితో వాగ్వివాదానికి దిగారు. దీంతో ఉద్రిక్తత పెరగడంతో పెద్ద సంఖ్యలో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. సూర్యాపేట డిఎస్పీ రవి, సిఐ రామకృష్ణ, నడిగూడెం, మునగాల ఎస్ఐలు అక్కడి చేరకుని మృతుని కుటుంబ సభ్యులు, బంధువులతో చర్చలు జరిపి న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

# అల్లా దయ అందరిపై ఉండాలి

## తాగ్యాగానికి ప్రతీక బక్రీద్

## మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ

పెన్‌పహాడ్,17జూన్,ప్రభాతవార్త:

త్యాగానికి ప్రతీక బక్రీద్ అని, అల్లా దయ అందరిపై ఉండాలని ఆ బగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ అన్నారు. సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని పెన్‌పహాడ్ ఈద్గాలో నిర్వహించిన ప్రార్థనలో పాల్గొని తోటి ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలని ,దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ నిర్వహించుకుంటుననట్లు తెలిపారు. భక్తి భావం విశ్వాసం కరుణ



ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ముస్లీంలు ఘనంగా జరుపుకోవాలని అన్నారని, బక్రీద్ సోదరభావం, ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. అల్లా ఆశిస్సులు ప్రజల ందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులు ఒకరినొకరుఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ లతీఫ్, మస్జిద్ అమీర్‌సాబ్ సయ్యద్, అలీ సాహె జాన్, రహీమాన్, చాంద్, మదర్, అజ్జు, లాల్ మీరా, పకీర్‌సాబ్, మహబూబ్ అలీ, రజిమ్, ఉస్మాన్, జాన్, ష రీ ఫ్, జమాల్, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక బక్రీద్

త్రిపురారం,17జూన్,ప్రభాతవార్త:



మత సామరస్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని శాంతి సామరస్యంతోపాటు త్యాగం సహానానికి పండుగ ప్రత్యేకత. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో ఈద్గాల వదనద పవిత్ర బక్రీద్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు వేకువమున ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పరస్పరం అభినందనలు తెలుపుకుని ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వారికి మండలంలోని వివిద రాజకీయ పార్టీల నాయకులు, పోలీసులు అభినందనలు తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించిన ముస్లిం సోదరులతో ఆయా దర్గాలవద్ద కోలాహలంగా కనిపించింది.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తి, శ్రద్ధలతో హరే రామ నామ జప యజ్ఞం

## ప్రసాద దాత ఎంపీటీసీ దాచేపల్లి రాజు సునీత దంపతులు

రాజాపేట ప్రభాతవార్త:

గీతా జయతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి భజన శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాధ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, బల్ల దామోదర్, కునూరు బిక్షపతి, బుడమ సత్యనారాయణ, నాల్ల శేఖర్ పద్మ, ఆడెపు శేఖర్, వినయ్, సాయికిరణ్, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ(మఠం) వంశపారంపర్య



పూజారి మహంత్ రామేశ్వర్ దాస్ వైష్ణవ్, కటకం లక్ష్మణన తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్ధప్రసాదాలను అందజేశారు. రాజాపేట ఎంపీటీసీ సభ్యులు దాచేపల్లి రాజు సునీత దంపతులు వారి కుమారుడు సాయి వినీత్‌లు ప్రసాద వితరణ చేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.

# వర్షాల కోసం నర్సాపురంలో కప్పలతల్లి ఆట

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం నరసాపురం గ్రామంలో సోమవారం వర్షాలు కురవాలని కోరుతూ గ్రామస్తులు కప్పతల్లి ఆట ఆడారు. చిన్నారులు రోకలికి పచ్చి బట్టలో కప్పను కట్టి కప్పతల్లి పాట పాడుకుంటూ ఇంటింటికి తిరిగారు. వానలు కురవాలని తాగు, సాగు నీటి సమస్య తీరాలని పిల్లలు పాటలు పాడగా మహిళలు రోకలిపై నీటిని పోసి పూజలు చేశారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

## -ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే: కుంభం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

సోమవారం భువనగిరి పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పవిత్రమైన బక్రీద్ పండుగ, త్యాగం, సహనం ఇచ్చే సందేశాలకు ప్రతీక అని, దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఆత్మీయ ముస్లింలు ఈ పండుగ జరుపుకుంటారని ఆయన అన్నారు. కరుణకు, భక్తికి, విశ్వాసానికి, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమాన్ రెడ్డి అన్నారు. ముస్లిం అల్లా అనుగ్రహం, మహ్మద్ ప్రవక్త ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అభిలాషించారు. ముస్లింలు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అల్లాను కోరినట్లు తెలిపారు. భువనగిరి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అనేక రకాల సంక్షేమం అభివృద్ధి, ప్రజల సేవలు అందించడమే తన యొక్క లక్షమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేశం, పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగలపల్లి రవీందర్, వివిధ వార్డుల కౌన్సిలర్‌లు, ముస్లీం, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హన్మాపురం, అనంతరం, తాజ్‌పూర్ గ్రామాల బిటి రోడ్డు మర్మతులు తక్షణమే చేపట్టాలి

## -సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*

హన్మాపురం, అనంతరం, తాజ్‌పూర్ గ్రామాల మధ్య ధ్వంసమైన బీటీ రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం హన్మాపురం గ్రామశాఖ ఆధ్వర్యంలో గుంతలు పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే మరమ్మతులు చేసి నూతన రోడ్డును వేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసింహ మాట్లాడుతూ.. హన్మాపూర్ మీదుగా అనంతరం నుండి బీబీనగర్, తాజాపూర్ నుండి బొమ్మలరామారం వివిధ గ్రామాలకు సంబంధించిన అనేకమంది ప్రయాణికులు, కార్మికులు, విద్యార్థులు, వృత్తిదారులు, రైతులు ప్రయాణం చేస్తు ఇబ్బందులు పడుతూ అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం అధికారులు పలుమార్లు రోడ్డు విషయంలో వారి దృష్టికి తీసుకుపోయిన గత నాలుగైదు సంవత్సరాలుగా గత ఎమ్మెల్యే కూడా రోడ్డు విషయంలో



పట్టించుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును పరిశీలన చేసి గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి బీటీ రోడ్డును వేయాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య, సహాయ కార్యదర్శి బండి శ్రీను, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దయ్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకాదశి పర్వదినం సందర్భంగా నగర సంకీర్తన ప్రత్యేక పూజలు

## శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభం

## -మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం

*రాజాపేట (ప్రభాతవార్త):*

ఏకాదశి పర్వదినం సందర్భంగా సోమవారం రాజాపేట మండలంలో పలు గ్రామాలలో ప్రత్యేక పూజలు నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. రాజాపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో, రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి, గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతీవర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి(మఠం) ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందు నుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. మర్కుకు శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట



శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు. ఆడెపు శేఖర్, బల్ల దామోదర్, ఎక్కలదేవి సోమరాజు, భార్గవ్, రాంచంద్రన్, వినయ్ కుమార్, సాహిత్, చామకూర అరుణ, పరమేశ్వరి, బిర్రు శ్రీనివాసులు, పార్వతి, డాక్టర్ భోగ జ్ఞానేందర్, ఉప్పల రమేష్, నాళ్ల శేఖర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా బొడ్రాయి పండుగ వేడుకలు

## హాజరైన ప్రముఖులు

*మోటకొండూరు (ప్రభాతవార్త):*

మోటకొండూరు మండల కేంద్రంలో ఆదివారం మొదలైన బొడ్రాయి, పండుగ వేడుకలలో సోమవారం మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఆలేరు, తుంగతుర్తి, నకిరెకల్, భువనగిరి మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర జిల్లా నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్, వస్పరి శంకరయ్య, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు వంగపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత, కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, ఎంపీటీసీ బుగ్గ పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కరుని రఘునాథరాజు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆడపడుచులు, మహిళలు బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి



బొడ్రాయికి నీళ్లు పోసి తమ మొక్కులను తీర్చుకున్నారు. ముందుగా వేద పండితులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని హోమం నిర్వహించి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమంలో పాల్గొన్న తనను కేసీఆర్ సన్మానించడం మరచిపోలేనిది

## -జాల గ్రామ తెలంగాణ ఉద్యమకారుడు ఠాగూర్ భగత్ సింగ్

*రాజాపేట (ప్రభాతవార్త):*

తెలంగాన రాష్ట్ర ఏర్పాటులో జరిగిన ఉద్యమంలో పాల్గొన్న తనకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సన్మానించడం మరచిపోలేని రోజు అని రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన ఠాగూర్ భగత్ సింగ్ అన్నారు. సోమవారం ఆయన వివరాలు చెబుతూ ఫామ్ హౌస్‌కు వెళ్లిన తనను తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత కేసీఆర్‌ను కలవడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. తన పది సంవత్సరాల కల నెరవేరింది అన్నారు. తన ఒళ్ళు పులకరించి ఆనంద భాష్పాలు వచ్చాయని భగత్ సింగ్ చెప్పారు. తన రాజకీయ జీవితానికి గొప్ప రోజుగా ఆయన మాట్లాడుతూ.. తన ఆనందానికి హద్దులు లేవని, కేసీఆర్ సన్మానం జీవితంలో గుర్తుండే రోజుగా ఆయన తెలిపారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

# మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

*గుండాల (ప్రభాతవార్త):*



మండలంలోని వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో బక్రీద్ పండుగ సందర్భంగా గ్రామ సమీపంలోని ఈద్గాలో ముస్లింలు ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా రామారం, మాసాన్‌పల్లి, గంగాపురం, నూనెగూడెం, తురకలపాపురం, వంగాల, అంబాల గ్రామాల నుండి ముస్లింలు హాజరై ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సమాధుల వద్ద వివిధ రకాల పూలతో పాటు గులాబీ పూలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మజీద్, సదర్, పాషుద్దీన్, ఇమామ్ ఫిరోజ్, జిల్లా కోఆప్షన్ ఎండి. ఖలీల్, మండల కోఆప్షన్ ఎండి. షర్ఫుద్దీన్, అన్వర్, బురాన్, సిరాజ్, ఖుద్ బోద్దీన్, అబ్బాస్, యాకూబ్, ఇర్ఫాన్, జలీల్, గౌస్, ఆజాం, జహంగీర్, రిజ్వాన్, సఫాన్, ఆన్సర్, ఇస్మాయిల్, నమజ్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక్ బక్రీద్

*వలిగొండ (ప్రభాతవార్త):*



త్యాగానికి ప్రతీకగా జరుపుకునే ఏకైక పండుగ బక్రీద్. ముస్లింలు పవిత్రంగా జరుపుకునే పండుగలో బక్రీద్ ఒకటి. ఈద్-ఉల్-జుహా అని కూడా ఈ పండుగను పిలుస్తారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం చివరి నెల హిజ్జ. ఈనెల 10వ రోజున బక్రీద్‌ను ముస్లింలు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. అల్లాహ్ ఆజ్ఞను తూచా తప్పకుండా పాటించడమే ఈ పండుగ అర్థం. హజరత్ ఇబ్రహీం ఖలీలుల్లా తన కన్న కొడుకు ఇస్మాయిల్‌ను త్యజించడానికి సిద్ధ పడ్డారు. హజరత్ ఇబ్రహీంకు తన 80వ ఏటా అల్లాహ్ సంతానాన్ని ప్రసాదిస్తారు. ఇస్మాయిల్ ఏడవ ఏట హజరత్ ఇబ్రహీం తన కుమారుడుని గొంతు కోయాలని కలలో అల్లాహ్ చెప్పడని తెలుపగా ఇస్మాయిల్ అందుకు అంగీకరించాడు. దీనికి అల్లాహ్ ఆజ్ఞగా భావించి ఇబ్రహీం తన కుమారుని గొంతు కోయడానికి సిద్ధం కాగా అస్థానంలో పొట్టేలు జంతువు ప్రత్యక్షం కాగా ఇది అల్లాహ్ మహిమ అని భావించి నాటి నుండి బక్రీద్ రోజున పొట్టేళ్లును బలిఇచ్చి ఒక భాగం స్వతానికి, ఒక భాగం బంధువులకు, ఒక భాగం బీదవారికి పంచిపెట్టే ఆచారంగా భావించి ఆచరిస్తున్నారు. ఈ సోమవారం బక్రీద్ పండుగను వలిబాష గుట్ట వద్ద ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఒకరిని ఒకరు అలింగనం చేసుకోని ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ డి.మహేందర్ లాల్ గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలు

## తక్షణమే తొలగించకపోతే పెనుప్రమాదం

నేరేడుచర్ల జూన్ 17 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామ సమీపంలోని నేరేడుచర్ల- జాన్ పహాడ్ రహదారిపై చెట్ల కొమ్మలు విరిగిపోయి ప్రమాదకరంగా మారాయి. ఇటీవల వీ చిన ఈదురు గాలులకు నేరేడుచర్ల- జాన్ పహాడ్ రహదారిలోని దిర్శించర్ల గ్రామ శివారులో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్న పెద్ద వృక్షాల కొమ్మలు విరిగి పోయాయి. రోడ్డుకు మధ్యలోనే పెద్ద కొమ్మలు విరిగిపోయి ఎదురుగా ఉన్న చెట్ల కొమ్మలపై ఆధారపడి ఉన్నాయి. అది ఎప్పుడు పడిపోతుందోనని ఆ రోడ్డుపై ప్రయాణించే ప్రయాణీకులు బిక్కు బిక్కుమంటూ వాహనాలు నడుపుతున్నారు. మరికొంత మంది అటువైపు నుంచి పోవడం కూడా బంద్ చేసినట్లు తెలుస్తుంది. అసలే వర్షాకాలం ఏ సమయంలో ఈదురు గాలులు వీస్తాయో.. ఆ కొమ్మ ఎప్పుడు ఎవరిపైన పడుతుందోనని భయంతో ప్రయాణీకులు వణికిపోతున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా ఆ



కొమ్మలను తక్షణమే తొలగించి ప్రమాదాలను నివారించాలని పలువురు కోరుతున్నారు. లేదంటే భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

## సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు

## ఇస్లాం ప్రపంచ శాంతిని కోరుతుంది

## ముఫ్తీ మహ్మద్ గౌసుద్దీన్

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 17 ప్రభాతవార్త

బక్రీద్ పండుగను పురస్కరించుకొని హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఈద్గా వద్ద సోమవారం ముస్లిం సోదరులు ఈదుల్ అజ్ హా (బక్రీద్) పండుగ నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద ముఫ్తీ మహ్మద్ గౌసుద్దీన్ మాట్లాడుతూ ఇస్లాం ప్రపంచ శాంతిని సోదర భావమే కోరుకుంటుందన్నారు. బక్రీద్ పండుగ వేళ పేద ముస్లింలకు, పేదలకు కుర్బానీ మాంసాన్ని అందించి వారు కూడా సంతోషంగా పండుగలో పాల్గొనేలా ప్రతి ఒక్కరు సహకరించి పండుగ జరుపుకోవాలని సూచించారు.



వర్షాలు లేకుండా అల్లాడుతున్న సమస్త కోటికి వర్షాలు సమృద్ధిగా కురిపించాలని ఈ సందర్భంగా అల్లాని వేడుకుంటూ ప్రార్థనలు చేశారు.అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మస్జిద్ కమిటి మాజీ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ, షేక్ బాజి ఉల్లా, షేక్ సైదా, ఎండి.అజీజ్‌పాషా, రఫీ, నవాబ్‌జానీ, యాసిన్, సిరాజ్, జానీపాషా, అబ్దుల్ రహీం, రసూల్, ముస్తఫా, ఇబ్రహీం, షంషుద్దీన్, అబా్ౖసలీ బాషా, మొయిన్, అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

# పాముకాటుకు గురై మహిళ మృతి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం సింగారం గ్రామానికి చెందిన కటికల తార పాముకాటుకు గురై మృతి చెందింది. ఆదివారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత గురువారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాము కాటు వేయడంతో చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్న తార మృతి చెందినట్లు చెప్పారు.



# బక్రీద్ పర్వదినం సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు

నూతనకల్,17జూన్,(ప్రభాతవార్త):

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మండల కేంద్రంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా మత పెద్ద పెద్దలు పండుగ గొప్పదనాన్ని తెలియజేశారు.బక్రీద్ పండుగ త్యాగాలకు ప్రతీకని, తోటివారిపట్ల దాన,త్యాగ గుణాలు ఎలా కలిగి ఉండాలో తెలియజేయడానికి నిదర్శనమే బక్రీద్ పండుగ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మత గురువు మౌలానా ముక్ర అబిద్, అబ్దుల్‌కాలిక్ ,అధ్యక్షులు జహంగీర్,కార్యదర్శి షకీల్, ముస్లిం పెద్దలు ఎస్.ఏ రజాక్, మహ్మద్ జాన్ ఆసిఫ్ కలీల్,గఫర్,కబడ్డి జాన్,అబ్దుల్ రహీ, మహ్మద్ జాన్,తదితర ముస్లిం సహోదరులు పాల్గొన్నారు.



# గిరి ప్రదక్షిణలో పాల్గొనున్న ప్రభుత్వ విప్ బీర్ల

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

మంగళవారం ఉదయం 5:30 నిమిషాలకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గిరి ప్రదక్షిణ చేయనున్నారు. గిరి ప్రదక్షణలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులుకావాలని కోరారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.



# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలో సోమవారం బక్రీద్ పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముస్లింలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుండి కోలాహలం నెలకొంది. కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు నగదు వస్త్ర దానం చేశారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ముస్లింలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# హుజూర్ నగర్ వార్త

# శ్రీ స్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు జూన్ 17 ప్రభాతవార్త

స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరి గాయి. ఈ కార్య క్రమాల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా ఏకాదశి వ్రతాలు, అర్చనలు

మేళ్లచెరువు జూన్ 17 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నిర్జల ఏకాదశి సందర్భంగా వ్రతాలు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, గుడి సేవలు, దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చ క్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్

నేరేడుచర్ల జూన్ 17 ప్రభాతవార్త



త్యాగానికి చిహ్నమైన బక్రీద్ పండుగను సంప్రదాయ సిద్ధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు తెల్లవారుజామునేస్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు ప్రార్థనలు ముగించుకున్న అనంతరం మత సామరస్యాన్ని ప్రతిబింబించేలా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, మిత్రులు, వ్యాపారులు, ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లింలు సాంప్రదాయంగా తమ స్నేహితులతో విందు భోజనాలు ఆరగించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా బక్రీద్ ప్రార్థనలు

మేళ్లచెరువు జూన్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మేళ్లచెరువులో, వెంకటరామాపురంలో, వేపలమాదారంలో, రామాపురంలో గల మసీదుల్లో, ఈద్గాలలో సోమవారం బక్రీద్ ప్రార్థనలు, అన్న ప్రసాద వితరణలు, సేమ్యా, స్వీట్లు, పలు దాన ధర్మాలు, పలు కార్య క్రమాలు కన్నుల పండువగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో గల ముస్లిం కుటుంబాలు అందరికీ ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్‌పిటిసి వాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భారీ సంఖ్యలో ముస్లిం కుటుంబాలు పాల్గొన్నారు.

## రామాపురంలో మెరిట్ స్కాలర్ షిప్‌లకు విద్యార్థుల ఎంపిక

మేళ్లచెరువు జూన్ 17 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు నాగరాజు, నాగతేజ, శ్రీరామ్ చరణ్‌లు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌లకు ఎంపికయ్యారని సోమవారం ప్రధానోపాధ్యాయులు మధు తెలిపారు. ఎంపికైన ఈ విద్యార్థులకు 4 సంవత్సరాలపాటు సంవత్సరానికి రూ. 12 వేల చొప్పున స్కాలర్ షిప్‌లు అందుతాయని తెలిపారు. మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపిఆశీర్వదించారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా

### ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

*తిరుమలగిరి సాగర్ 17, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం తిరుమలగిరి సాగర్ మండలంలోని బోయగూడెం గ్రామంలో సీడీపీ నిధుల ద్వారా మంజూరైన రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించే మట్టి రోడ్డు పనులకు అయన భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసేందుకు సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, అంతర్గత రహదార్ల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో అల్లి పెద్దిరాజుయాదవ్, నెమలి కృష్ణారెడ్డి, కూన్‌రెడ్డి లింగారెడ్డి, మాలె సత్యంరెడ్డి, పొదిల మల్లయ్యయాదవ్, మండలి శ్రీనివాస్‌యాదవ్, జలేందర్‌రెడ్డి, నెమలి మల్లారెడ్డి, నెమలి సత్యంరెడ్డి, సీకే యూత్ అధ్యక్షులు బండి రమేష్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.






## తెలంగాణ ప్రాంతానికి ఉద్వేగ నిలయం మోత్కూర్

### తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి

*మోత్కూర్ ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రాంతానికి ఉద్వేగ నిలయం మోత్కూర్ అని తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైజె ఫంక్షన్ హాల్‌లో మోత్కూరు ప్రజాభారతి సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ పూర్వ ప్రధాన కార్యదర్శి; కవయిత్రి మర్రి జయశ్రీ రచించిన మమతల పందిరి ఆవిష్కరణ, అంకితోత్స వం ప్రజా భారతీ అధ్యక్షుడు, కవి దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిద్ధారెడ్డి మాట్లాడుతూ.. కవులు, కళాకారులు, గాయకులు, ఉద్యమకారులకు నిలయంగా మోత్కూర్‌ను చెప్పవచ్చని పేర్కొన్నారు. మమతల పందిరి సంకలనాన్ని ఆవిష్కరించి కవయిత్రి జయశ్రీ తల్లి మరియమ్మకు అంకితం ఇచ్చారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య గ్రంథ సమీక్ష చేశారు. సభలో హైదరాబాద్ డిప్యూటీ కలెక్టర్ దామల రాంప్రసాద్, కులీ కుతుబ్షా, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మీసాల సైదులు, జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి బండారు జయశ్రీ, విశ్రాంత ఉద్యోగుల సంఘం మోత్కూరు తాలూకా పూర్వ అధ్యక్షుడు మర్రి ఆనందం, కేరళ నాభి అకాడమీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గోలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## భౌతిక కాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

అడ్డగూడూరు పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గూడెపు పరమేష్ తండ్రి గూడెపు ఏల్లయ్య ఆదివారం సాయంత్రం మరణించారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ వారి నివాసానికి వెళ్లి ఏల్లయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులకు రూ. 25వేల ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఎంపీపీ అంజయ్య, జడ్పిటీసీ జ్యోతి అయోధ్య, మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్, మహేంద్ర నాథ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, సత్యం గౌడ్, జనార్ధన్ రెడ్డి, దేవగిరి, బాబు మహాజన్, అరవింద్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెల స్కీములో అవినీతి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి

*తిరుమలగిరి ప్రభాతవార్త:*

గొర్రెల స్కీములు అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారులను, ప్రజాప్రతినిధులను అరెస్టు చేయాలని గొర్ల మేకల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వెలిశాల గ్రామంలో గొర్రెల మేకల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ.. గొల్ల కురుమల నుండి సుమారు 100 కోట్ల అవినీతికి పాల్పడిన అధికారులను అరెస్టు చేసి వారి నుండి డబ్బులు రికవరీ చేయాలని, ఏ స్థాయి అధికారి ప్రజాప్రతినిధునైన తక్షణమే అరెస్టు చేయాలన్నారు. రెండో విడత డీడీలు తీసి నేటికి సంవత్స రం అయిన వారి డబ్బులు వారికి తిరిగి చెల్లిస్తామని అధికారులు చెప్పడం తప్ప డబ్బులు ఇవ్వడం లేదన్నారు. డీడీలు తీసిన ప్రతి ఒక్క గొల్ల కురుమకు 5 లక్షల వరకు అకౌంట్‌లో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కదారి లింగయ్య, చిరబోయిన సొమ్ములు, ధూపటి రాములు తదితరులు పాల్గొన్నారు.



## త్యాగనిరతికి, ధర్మబద్ధతకుదాతృత్వానికి ప్రతీక బక్రీద్

*మోత్కూర్,ప్రభాతవార్త:*

త్యాగనిరతికి, ధర్మబద్ధతకు, దాతృత్వానికి, బక్రీద్ ప్రతీకగా నిలుస్తుందని, పేద ధనిక, తారతమ్యాలు లేకుండా రాగద్వేషాలకు అతీతంగా, ముస్లింలందరూ భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ జరుపుకుంటారని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మోత్కూర మండలం పాలడుగు గ్రామంలో సీపీఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలను కలిసి బక్రీద్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, ఎండీ.హబీబ్, ఎండి.లతీఫ్, ఎండి.అలీమ్ పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా వెంకటేశ్వరస్వామి కల్యాణం

*తుంగతుర్తి, జూన్ 17 ప్రభాతవార్త:*

గోవింద నామస్మరణతో దేవునిగుంట తండా మార్మోగింది. మండల పరిధిలోని దేవునిగుట్ట తండా గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి మహాక్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ శ్రీదేవి..భూదేవి సతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి విశేష కల్యాణం సోమవారం కన్నుల పండువగా జరిగింది. మహా క్షేత్రం షష్టమ వార్షికోత్స వాల్లో భాగ ంగా ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ సంవత్స రం కూడా దేవదేవుని విశేష కల్యాణాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నిర్వహించిన కలా ్యణోత్స వంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పా ల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎమె ్మల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు ఈ మేరకు వెంపటి గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు పీటల మీద కూర్చుని శ్రీనివాసుని కల్యాణాన్ని జరిపించారు. వేదపండితులు మంత్రోచ్చారణతో పాటు కల్యాణం విశిష్టతను దాని వల్ల కలిగే మంచిన అర్థాలతో సహా వివరించారు. శ్రీ వెంకటేశ్వరుని కల్యాణం నిర్వహణకు మహాక్షేత్రాన్ని రకరకాల పుష్పాలలో అలంకరించారు. శ్రీ వెంకటేశ్వరుని కల్యాణానికి ముందు దేవతామూర్తులకు వేదపండితులు చక్రసా ్నానం జరిపించారు. ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ నాకు అఖండ విజయాన్ని అందించిన ఈ నియోజకవర్గ ప్రజలను, దేవుని గుట్టతండా ప్రజానీకాన్ని ఆ దేవుడు చల్లగా చూడాలని ప్ర ార్థించినట్లు తెలిపారు. అదే విధంగా గ్రామం నుండి ఈ గుట్టపైకి భక్తులు రవాణా సౌ కర్యార్థం రోడ్డును, విద్యుత్ సౌ కర్యాన్ని మంజూరు చేం యస్తానని హామీ ఇచ్చారు. అన ంతరం ఆలయ ప్రాం గణంలోని కోనేరును పరిశీ లించిన ఎమ్మెల్యే ఇక్కడి విశిష్టతను ఎ ండోమెంట్ అధి కార ులకు వివ రించి తగిన సౌకర్యాలు కల్పించడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో గ్రామ అధ్యక్షులు గుగులోతు కాలు, గుగులోతు భాస్కర్, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, దాయం ఝాన్సీ, రాజిరెడ్డి, సుంకరి జనార్ధన్, మండల ఉపాధ్యాక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పట్ల శంకర్, వివిధ గ్రామాల నాయకులు దేవునిగుట్టతండా గ్రామస్తులు మండల నాయకులు, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బక్రీద్ పండుగ

*తుంగతుర్తి, జూన్ 17 ప్రభాతవార్త:*



భక్తి విశ్వాసాలు త్యాగానికి ప్రత్యేకంగా జరుపుకునే బక్రీద్ పండుగను సోమవారం ముస్లిం సోదరులు ఈద్గా వద్ద వద్ద ప్రార్థనలు చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రజలు ఈద్గా వద్దకు ముస్లిం సోదరులు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మౌలానా అబ్దుల్ ఆహాద్ బక్రీద్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకోవడం జరిగింది. ఒకరినొకరు బక్రీదు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాటికొండ సీతయ ్య, బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సదర్ ఉస్మాన్, అన్వర్, దస్తగీర్, నజీర్, ఆలీసాబ్, రఫీక్, బాష, అమీర్, ఎలక్ట్రికల్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

**-మృతుడు నిశాంత్‌కు 5నెలల క్రితమే వివాహం**

మల్హర్‌రావు, జూన్ 17, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం ఉదయం విద్యుత్ షాక్‌తో దుద్దుల నిశాంత్(30) అనే యువకుడు మృతి చెందిన సంఘటన గ్రామంలో తీవ్ర విషాధాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే..నిశాంత్ తన ఇంటి ఆవరణలో ఉన్న బోర్ మోటార్ వైరు తెగిపోవడంతో గమనించకుండా వైర్‌ను తగలడంతో ఇద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు నిశాంత్‌కు ఐదు నెలల క్రితమే వివాహం జరగగా, భార్య సృజన, తల్లితండ్రుల రోదనలు చూసిన గ్రామస్తులకు కంటతడి పెట్టించాయి. భార్య సృజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కొయ్యూర్ ఎస్సై వడ్లకొండ నరేష్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కళ్లు తెరవక ముందే కాటికి చేర్చారు

**-మానవత్వం మంటగలసిన వెళ**

**-రైల్వే ట్రాక్ ప్రక్కన శిశువును పడేసిన వైనం**

మహబూబాబాద్,జూన్17,ప్రభాతవార్త

సమాజంలో రోజురోజుకు జరుగుతున్న పరిణామాలు మనవత్వాన్ని మంటగొలిపే విధంగా ఉన్నాయి. శిశువు కళ్లు తెరువక ముందే తనను కన్నవారు కాటికి చేర్చారు. కసాయి తల్లి చేసిన పని సభ్యసమాజం తలదించుకునేలా ఉంది. ఆదివారం సాయంత్రం సమయంలో గుర్తుతెలియని వ్యక్తి కళ్లు తెరవని పసిగొడ్డును మహబూబాబాద్ రైల్వేట్రాక్ సమీపంలో పడవేసి వెళ్లారు. సమాచారం తెలిసిన వెంటనే జీఆర్‌పి ఎస్సై జె.సురేష్ సంఘటనా స్థలానికి వెళ్లి మృతిచెందిన శిశువును స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చురిలో భద్రపరిచారు. దీనిపై కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి

మరిపెడ,జూన్17,ప్రభాతవార్త

మండలంలోని దంటకుంటతండాలో కుటుంబ కలహాలతో వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం భూక్య లక్ష్మి తన భర్తతో గొడవ నేపథ్యంలో విషయాన్ని సొదరులకు తెలియజేసింది. దీంతో సొదరులకు తన భర్తకు జరిగిన గొడవలో తన సొదరుడు పాండు తలకు బలమైన గాయం కావడంతో అతన్ని ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మరణించినట్లు తెలిపారు. అతని బార్య మంగా పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపిగా షేక్ సలీమా ఐపీఎస్

వరంగల్ ప్రభాతవార్త

వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపిగా ఐపీఎస్ అధికారి షేక్ సలీమాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటి వరకూ వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపిగా పనిచేసిన ఎంఏ బారిని బదిలి చేసింది. జనగామ డిసిపిగా రాజమహేంద్ర నాయక్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈయన వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సీఎస్ ఏసీపీగాను అలాగే ములుగు, మహబూబాబాద్ డిఎస్పీగా పనిచేసి అదనపు ఎస్పీగా పదోన్నతిపై భూపాలపల్లి జిల్లా వెళ్లారు. అక్కడి నుండి ఎస్పీగా పదోన్నతి పొంది ప్రస్తుతం కరీంనగర్ జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పీగా పని చేస్తున్నారు.

## చెల్పూర్ కేటీపిపి ముందు రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**-కేటీపిపిలో పని చేస్తున్న ఆర్టీజన్ కార్మికుడికి తీవ్రగాయాలు**

గణపురం, జూన్ 17, ప్రభాతవార్త

గణపురం మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు సోమవారం ఉదయం ఢీకొన్నాయి. ఈఘటనలో కేటీపిపిలో ఆర్టిజన్‌గా విధులు నిర్వహిస్తున్న కొండెంగ శ్రీనుకు తీవ్ర గాయాలు అయి పరిస్థితి విషమించడంతో స్థానికులు అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## కుటుంబ కలహాలతో వివాహిత మృతి

**-ప్రియుడు ఆత్మహత్యాయత్నం**

బయ్యారం,జూన్17,ప్రభాతవార్త



కుటుంబ కలహాలతో వివాహిత మృతిచెందిన సంఘటన మండలంలోని కోటగడ్డ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం కొట్టెం రవళి(23) భర్తతో విబేదాలు రావడంతో బ్రతుకుదెరువు కోసం భూవనగిరికి వెళ్లి అక్కడ కోళ్లఫాంలో పనిచేస్తుంది. అదే గ్రామానికి చెందిన మెండు రఘువేందర్ అదే కోళ్లఫాంలో పనిచేస్తుండడంతో వారి మద్య ప్రేమ చిగురించింది. విషయాన్ని గమనించిన ఆమె భర్త పంచాతీయ పెట్టే క్రమంలో వారిద్దరూ సొంతగ్రామానికి చేరుకున్నారు. కుటుంబ కలహాలు తట్టుకోలేక రవళి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కాగా విషయం తెలుసుకున్న ప్రేమికుడు రఘువేందర్ కత్తితో గాయపర్చుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతన్ని స్థానిక మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఎస్సై ఉపేందర్‌ను వివరణ కోరగా మృతి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ప్రతీ సోమవారం విద్యుత్ ప్రజావాణి

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండల కేంద్రంలో సబ్‌స్టేషన్‌లో ఏఈ విశ్వప్రసాద్ విద్యుత్ ప్రజావాణి నిర్వహించి వినియోగదారుల నుండి పిర్యాదులు తీసుకోవడం జరిగింది.నడికూడ మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో ప్రతీ సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.విద్యుత్ వినియోగదారుల పిర్యాదులను ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం ఒంటి గంట వరకు స్వీకరించబడునని వినియోగదారులు పిర్యాదు చేసిన తర్వాత వారికి రశీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ పిర్యాదులను పరిశీలించి సమస్యను బట్టి నిర్ణీత గడువుల్లోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.వినియోగదారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు నడికూడ మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో పిర్యాదులు తీసుకుంటారని వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## వెంకటాపూర్ మండల ప్రజల సాకారం మరువలేనిది

బదిలీపై వెళ్తున్న ఎస్సై చల్లా రాజు



వెంకటాపూర్, జూన్ 17, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండల ప్రజల సాకారం మరువలేనిదని వెంకటాపూర్ ఎస్ఐగా విధులు నిర్వర్తించి బదిలీపై బదిలీపై వెళ్తున్న చల్లా రాజు అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ వెంకటాపూర్ మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మీడియా మిత్రులకు, పోలీస్ స్టేషన్ సిబ్బందికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. తాను వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో గత సంవత్సరం అక్టోబర్ మాసంలో బాధ్యతలు తీసుకోవడం జరిగిందని అన్నారు. నాటి నుండి నేటి వరకు అన్ని సమయాల్లో నాకు చేదోడు వాదోడుగా ఉండి ఎక్కడ కూడా శక్తి వంచన లేకుండా మీ యొక్క పూర్తి సహకారాలు అందించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. మీ యొక్క ఆదరాభిమానాలు మరియు ఆప్యాయతల వల్ల నేను వెంకటాపూర్ మండలంలో సుమారు 9 నెలల పాటు సమర్థవంతంగా పనిచేసి ప్రజలందరికీ సమర్థవంతమైన పరిపాలన అందించి మీ మనసులో నాకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకోగలిగానని ఆయన పేర్కొన్నారు. కాగా మీడియా మిత్రులు, ప్రజలు పోలీస్ స్టేషన్‌కి చేరుకొని ఎస్.ఐ రాజును ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు.

## ముస్లింలు కూడా మన సోదరులే ముస్లిం మైనార్టీలను ఆదరించాలి

**బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలకు**

**శుభాకాంక్షలు తెలిపిన డా. పోరిక రవీందర్**

ములుగు, జూన్ 17, ప్రభాతవార్త :

ముస్లిం మైనార్టీలు కూడా మన సోదరులేనని జిల్లా టిబి, ఎయిడ్స్ నియంత్రణాధికారి, బ్లడ్ డొనేషన్ కో ఆర్డినేటర్ డా. పోరిక రవీందర్ నాయక్ అన్నారు. ము స్లింల పవిత్ర పండుగల్లో ఒక టైన బక్రీద్ పర్వదినాన ఆయన ముస్లిం మైనార్టీలకు శుభ ాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. రవీందర్ నాయి ుక్ మాట్లాడుతూ మనది లౌకిక దేశమని ముస్లింలను మనం ఎంతగానో గౌరవించాలని, వారి పట్ల ప్రేమగా వ్యవహ రించాలని ఆయన అన్నారు. మన దేశంలో ఉంటున్న మైనార్టీలు ముస్లింలు, క్రైస్తవులకు పూర్తి భద్రత కలిగేలా మనమంతా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ముస్లింలతో పాటు అన్ని మతాల వారికి తాను పూర్తి సహకారం అందించి తన శక్తి సామార్థ్యాలకు అనుగుణంగా చేయూతనిస్తానని డా. రవీందర్ నాయక్ ఈ సందర్భంగా తెలిపారు.

## ఉన్నత చదువులకోసం ఆర్థిక సహాయం చేసిన పోలీస్ బృందం

ప్రభాతవార్త కన్నాయిగూడెం

మండలంలోని సింగారం గ్రామనికి చెందిన ఆదివాసి విధ్యార్ధి ఆలం శ్వేతకు ఉన్నత చదువుల నిమిత్తం కన్నాయిగూడెం పోలిసుల బృందం ఇరవై వేల రుపాయల ఆర్ధిక సహయం చేసినారు.అలేం శ్వేతకు ప్రతిష్టాత్మకమైన నీట్ ఇంటిగ్రేటెడ్ బీఈడి,చేస్తున్నది,అలం శ్వేత కుటుంబం చదువులకు ఫిజు కట్టలేని పరిస్థితి ఉండటంతో విషయం తెలుసుకున్నా కన్నాయిగూడెం యస్ ఐ సురేష్ ఐదు వేల రుపాయలు,సీఆర్పీఎఫ్ సిబ్బంది పదిహెను వేల రుపాయలు మొత్త ఇరవై వేల రుపాయలు పోలిస్ స్టేషన్ అవరణలో శ్వేతకు పై చదుల నిమిత్తం ఆర్ధిక సహయం అందించారు.అనంతరం యస్ ఐ సురేష్ మాట్లాడుతు విద్యార్ధులు కష్టపడి చదివి ఉన్నత స్థానలకు అధిరోహించాలని అన్నారు.అలాగే మండలంలోని విద్యార్థులు చదువులు మద్యలో మానివేయకుండా చదువులు కోన సాగించాలని అన్నారు.విద్యా ద్వార మాత్రమే ఉజ్వల భవిష్యత్ నిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్,సీఆర్పిఎఫ్,సిబ్బంది పాల్గోన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**వినియోగదారులు సహకరించాలి**

మిర్యాలగూడ, జూన్ 17 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పట్టణ ఏఈలు కె.వెంకటరెడ్డి,ఎస్.వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18న ఉదయం 7గంటల నుండి 10 గంటల వరకు మిర్యాలగూడ సబ్‌స్టేషన్ నుండి వచ్చే 11కెవి హౌసింగ్‌బోర్డు ఫీడర్‌లో ట్రీకటింగ్ మరమ్మతులు ఉన్నందున ఈ ఫీడర్ పరిధిలో ఉన్న వినోభానగర్, ముత్తిరెడ్డి,సుందర్‌నగర్, రెడ్డికాలనీ,విద్యానగర్, పెద్దబజార్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో పాటు 11 కెవి సీతారాంపురం, శాంతినగర్, సంతోష్‌నగర్,కృష్ణకాలనీ వారికి కూడా విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు తెలిపారు. గృహ, వాణిజ్య వినియోగదారులు, ప్రజలు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని కోరారు.

# స్వామివారికి లక్ష పుష్పార్చన





**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి క్షేత్రంలో శుక్రవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు నిత్య పూజల అనంతరం ఆలయ అర్చకులు వైభవంగా లక్ష పుష్పార్చన నిర్వహించారు. స్వామి అమ్మవార్లను బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి రగు రంగు పూలతో స్వామి అమ్మవార్లకు లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## యాదగిరీశుని సన్నిధిలో ఎంపీ బలరాంనాయక్



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న స్వయంభూ శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ పోరిక బలరాంనాయక్ దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఆలయ పురవీధులలో పర్యటించి దేవస్థానాన్ని సందర్శించారు. అనంతరం అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కార్యనిర్వహణాధికారి శాలువాతో సత్కరించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్





### మైనార్టీలకు విద్య, ఉద్యోగలలో రిజర్వేషన్లను కల్పిస్తాం

### రాష్ట్ర రోడ్లు భవనాలు సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి

**నలగొండ అర్బన్ ప్రభాతవార్త:** త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగని, ముస్లింలకు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. సోమవారం బక్రీద్ పర్వదిన సందర్భంగా నల్గొండ పట్టణంలోని మునుగోడు రోడ్డులోని ఈద్గాలో బక్రీద్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముస్లింలకు ప్రత్యేకంగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నల్గొండ పట్టణంలో గత 30 సంవత్సరాలుగా హిందూ ముస్లింలనే తారతమ్యం లేకుండా అన్నదమ్ములుగా కలిసి ఉంటున్నారని తెలిపారు. పేద ముస్లింలకు ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. పెరుగుతున్న జనాభా సందర్భంగా ఈద్గాను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో చదువుకున్న ముస్లిం యువతకు అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందరూ బాగుండాలని అల్లాను ప్రార్ధించినట్లు తెలిపారు. బక్రీదు సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తుతో శాంతియుతంగా ప్రార్ధనలు జరిగేలా చేసిన పోలీస్ డిపార్ట్మెంట్‌కి ఎస్పీ చందనా దీప్తికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ చందనా దీప్తి, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఏఎస్పి రాములు నాయక్, నల్గొండ ఆర్డీవో రవి, నల్గొండ ఎమ్మార్వో శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, ఫీజ్ కమీటీ సభ్యులు ఈ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టణంలోని 22వ వార్డు కౌన్సిలర్ మసద్ నివాసానికి వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి వెంట నలగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఉన్నారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు ఉన్నారు.

## సూర్యాపేట ఎస్పీగా సన్‌ప్రీత్‌సింగ్




**ప్రభాతవార్త, సూర్యాపేట :**

సూర్యాపేట జిల్లా ఎస్పీగా సన్‌ప్రీత్ సింగ్‌ను నియమిస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాల ఎస్పీగా పనిచేస్తున్న ఆయన బదిలీపై సూర్యాపేటకు వస్తున్నారు. సూర్యాపేట ఎస్పీగా పనిచేస్తున్న రాహుల్‌హెగ్డే హైద్రాబాద్ ట్రాఫిక్ డీసీపీకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సన్‌ప్రీత్‌సింగ్ 2011 ఐపీఎస్ అధికారి.

# నల్లగొండను నందనవనంగా తీర్చిదిద్దుతా

### రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నలగొండ అర్బన్ ప్రభాతవార్త:** నల్గొండ పట్టణాన్ని నందనవనంలాగా, అన్ని రకాలుగా తీర్చిదిద్దడంతో పాటు ఉదయ సముద్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి బక్రీద్ సందర్భంగా మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. అనంతరం పానగల్‌ప్లై ఓవర్ సర్వీస్ రహదారిలో రూ.5కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. గత ప్రభుత్వంలో డ్రైనేజీ లైన్ తీయకుండా హడావుడిగా పనులు పూర్తి చేశారని విమర్శించారు. ఈ డ్రైనేజీ పనులు చేయకపోవడం వల్ల పానగల్ ప్లై ఓవర్ వద్ద ఇబ్బందులు తలెత్తాయన్న ఉద్దేశంతో తక్షనమే రూ.5.5కోట్లు మంజూరు చేయించి భూగర్భ డ్రైనేజీ పనులను పూర్తి చేయిస్తున్నాట్లు పేర్కొన్నారు. పట్టణం నుండి జాతీయ రహదారి వెళ్లకుండా నల్లగొండ పట్టణం బయట నుండి రూ.700 కోట్ల వ్యయంతో రింగ్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. సమీపంలో ఇందిరా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఇందిరాగాంధీ చౌరస్తాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని వివరించారు. ఉదయ సముద్రాన్ని టూరిజం స్పాటుగా అభివృద్ధి చేస్తామని, చందనపల్లి వద్ద ఉన్న డంపింగ్ యార్డ్‌లో ట్రీట్మెంట్ ప్లాంటు ఏర్పాటు చేయబోతున్నామని, దేవరకొండ రోడ్‌లో ఉన్న సెయింట్ ఆల్ఫన్సెస్ హై స్కూల్ వద్ద ఎస్కలేటర్‌తో కూడిన రోడ్డు ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తద్వారా సుమారు విద్యార్థులకు రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా నివారిస్తున్నామని, దేవరకొండ రోడ్డులో ఉన్న వైయస్సార్ సర్కిల్ కూడా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నల్లగొండ అవుటర్ రింగ్ రోడ్డు కింద భూములు, ఇండ్ల స్థలాలు కోల్పోయే వారికి మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం అందించడమే కాకుండా, ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాలను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు



చేయడంతోపాటు ప్రమాదాలకు కారణమయ్యే చెట్లను తొలగిస్తున్నామని, మంత్రితో పాటు, పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.